పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక
www.mediatodaydaily.com
మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 62 | బుధవారం 3-6-2026 | పేజీలు 12 | వెల 5/-

# తెలంగాణ రైజింగ్‌కు శ్రీకారం

◆ అమరవీరుల త్యాగాలకు వందనం ◆ సంక్షేమంతో సమగ్రాభివృద్ధి ◆ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం ◆ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 2 మీడియా టుడే**

స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల పాటు సాగిన ఉద్యమ పోరాటాలు, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో పాల్గొన్న ఆయన, భద్రతా దళాల కవాతును పరిశీలించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు తెలంగాణ భవిష్యత్ అభివృద్ధి దిశగా ప్రజా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల వల్లే రాష్ట్రం సాధ్యమైందని, ఆ స్ఫూర్తితోనే ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. డిసెంబర్ 7, 2023న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి తెలంగాణ అభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన మాజీ





ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు వారు చేసిన కృషిని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడుకున్నప్పటికీ రైతులకు అండగా నిలిచేందుకు రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ అమలు చేశామని చెప్పారు. గత రెండున్నరేళ్లలో వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం లక్షా యాభై ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు వెల్లడించారు. రైతులు పండించిన ధాన్యం, మొక్కజొన్న, ఇతర పంటలకు కనీస మద్దతు ధర అందిస్తూ చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రైతులు దళారుల బారిన పడకుండా ప్రభుత్వం నేరుగా కొనుగోలు ప్రక్రియ నిర్వహిస్తోందన్నారు.తెలంగాణ నీటి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో రాష్ట్ర హక్కులను సాధించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించి ఉత్తర తెలంగాణకు సాగునీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి వనరుల వినియోగంలో రాజీ పడకుండా తెలంగాణ ప్రయోజనాలను కాపాడుతామని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారు దాదాపు పది వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని వివరించారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తి కేంద్రాలుగా తీర్చిదిద్దుతూ లక్షలాది మంది మహిళలను స్వయం ఉపాధి దిశగా నడిపిస్తున్నామని చెప్పారు.యువతకు ఉద్యోగాల కల్పనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శక విధానాలతో అరవై ఏడు వేల ఏడు వందల అరవై మూడు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సంస్కరణలు చేపట్టి రికార్డు స్థాయిలో నియామకాలు పూర్తి చేశామని చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా నోటిఫికేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని విశ్వసిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం విస్తృత చర్యలు చేపట్టామని, వేలాది పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించినట్లు చెప్పారు.

# గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు బస్సులు ఢీకొని ఏడుగురు మృతి



**న్యూఢిల్లీ, జూన్ 2 మీడియా టుడే**

గుజరాత్-మహారాష్ట్ర హైవేపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. రెండు బస్సులు, ఒక ట్రాక్టర్ ఒకదానికొకటి ఢీకొన్న ఘటనలో ఏడుగురు ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని సజీవదహనమవగా, మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. బర్డోలి తాలూకాలోని ఊవా, మానేక్‌పూర్ గ్రామాల మధ్య ఉన్న ధూలే-సూరత్ జాతీయ రహదారిపై ఈ విషాదం చోటుచేసు కుంది. ధూలే నుంచి నవాపూర్ మీదుగా సూరత్‌కు వెళ్తున్న ఒక ఎస్టీ బస్సు, ఎదురుగా వస్తున్న మరో ఎస్టీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాద ధాటికి బస్సుల్లో ఒకటి జాతీయ రహదారిపైనే బోల్తా పడింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. బస్సు బోల్తా పడిన కొద్ది క్షణాల్లోనే పెద్ద శబ్దంతో పేలుడు సంభవించి, మంటలు క్షణాల వ్యవధిలో వాహనం అంతటా వేగంగా వ్యాపించాయి. దీంతో బస్సులో ఉన్న కొంతమంది ప్రయాణికులకు బయట కు వచ్చే అవకాశం కూడా లభించలేదు. ఫలితంగా ఏడుగురు ప్రయాణి కులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే స్థానిక అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, 108 అంబులెన్స్ వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సూరత్ రూరల్ ఎస్పీ రాజేశ్ గధియా మాట్లాడుతూ.. 'అగ్నిమాపక దళం బస్సులో చెలరేగిన మంటలను అదుపులోకి తెచ్చారు. క్షతగాత్రులను రక్షించి వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్ట్‌మార్టం నిమిత్తం బార్డోలిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నాం' అని అన్నారు.

## రక్షణ రంగంలో మరో మైలురాయి..

# రుద్ర క్షిపణి పరీక్ష విజయవంతం



**న్యూఢిల్లీ, జూన్ 2**

భారత రక్షణ రంగంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన ఎయిర్-టు-సర్ఫేస్ లక్ష్యాలను ఛేదించే రుద్ర ఎం-2 క్షిపణి పరీక్షను రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ మంగళవారంనాడు విజయవంతంగా పూర్తి చేసింది. ఒడిశా తీరం వీలర్ ఐలాండ్‌లోని ఐటీఆర్ చండీపూర్ వేదికగా ఈ పరీక్ష నిర్వహించింది. ముందుగా నిర్దేశించిన లక్ష్యాన్ని అత్యంత ఖచ్చితత్వంతో క్షిపణి ఛేదించినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అత్యాధునిక రేంజ్ పరికరాలు, కెమెరాలతో సేకరించిన ఫ్లైట్ డాటా ఆధారంగా ఈ విజయాన్ని నిర్ధారించినట్టు పేర్కొంది. రుద్ర ఎం-2ను విజయవంతంగా పరీక్షించిన డీఆర్‌డీఓ, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, ఇండస్ట్రీ భాగస్వాములు, డవలప్‌మెంట్ ఏజెన్సీలను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు.

# అమెరికాలో 30 మంది భారతీయుల అరెస్ట్

◆ ట్రక్కు డ్రైవర్లపై తనిఖీలు
◆ అక్రమ వలసదారుల గుర్తింపు
◆ బహిష్కరణ ప్రక్రియ ప్రారంభం

**వాషింగ్టన్, జూన్ 2: మీడియా టుడే**

అమెరికాలో అక్రమంగా నివసిస్తూ వాణిజ్య ట్రక్కు డ్రైవర్లుగా పనిచేస్తున్న సుమారు 30 మంది భారతీయులను అమెరికా సరిహద్దు భద్రతా అధికారులు అరెస్ట్ చేశారు. ఫెడరల్ ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో వీరు పట్టుబడగా, ప్రస్తుతం వారిని దేశం నుంచి బహిష్కరించే ప్రక్రియ ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. అరిజోనా రాష్ట్రంలోని యూమా సెక్టార్ పరిధిలో మే 11 నుంచి 15 వరకు "ఆపరేషన్ చెక్‌మేట్" పేరుతో ఈ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తూ కమర్షియల్ వాహనాలు నడుపుతున్న వ్యక్తులను గుర్తించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు. ఆపరేషన్ సందర్భంగా మొత్తం 52 మందిని అదుపులోకి తీసుకోగా, వారిలో 36 మంది సెమీ ట్రక్కుల డ్రైవర్లుగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. అరెస్టయిన 36 మంది ట్రక్కు డ్రైవర్లలో 30 మంది భారతీయులే కావడం విశేషం. మిగిలిన వారిలో మెక్సికో, ఎల్ సాల్వడార్, రష్యా దేశాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. తనిఖీల సమయంలో వీరిలో చాలామంది వద్ద ఉన్న ఉపాధి పత్రాలు వారి చట్టబద్ధ హోదాకు అనుగుణంగా లేవని విచారణలో తేలినట్లు వెల్లడించారు. యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ విడుదల చేసిన ప్రకటనలో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడమే ఈ చర్యల లక్ష్యమని పేర్కొంది. అమెరికా సరఫరా వ్యవస్థలో కీలక పాత్ర పోషించే ట్రక్కింగ్



రంగంలో నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. వాణిజ్య వాహనాలు నడిపే వ్యక్తులు చట్టబద్ధ అనుమతులు కలిగి ఉండేలా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపింది. ఇటీవలి కాలంలో అమెరికా ప్రభుత్వం అక్రమ వలసదారులపై మరింత కఠిన వైఖరి అవలంబిస్తోంది. ముఖ్యంగా వీసా గడువు ముగిసినా దేశంలోనే కొనసాగుతున్న వారు, తప్పుడు పత్రాలతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై విస్తృత తనిఖీలు నిర్వహిస్తోంది. గత కొన్ని నెలలుగా జరిగిన పలు ఆపరేషన్లలో కూడా భారతీయులు సహా అనేక దేశాల పౌరులు పట్టుబడిన ఘటనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం అరెస్టయిన 30 మంది భారతీయుల వివరాలను అధికారులు గోప్యంగా ఉంచారు. వారి పేర్లు, స్వస్థలాలు, అమెరికాలోకి ప్రవేశించిన విధానం వంటి అంశాలను వెల్లడించలేదు. అయితే ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ చట్టాల ప్రకారం వారిపై దేశ బహిష్కరణ చర్యలు కొనసాగుతున్నట్లు సమాచారం. అమెరికా హైవేల భద్రత, వాణిజ్య రవాణా వ్యవస్థలో చట్టబద్ధత ను నిర్ధారించడంలో భాగంగానే ఇటువంటి తనిఖీలు మరింత విస్తరించే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

## న్యాయవాదుల తరపున

# రాష్ట ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు పై హర్షం**
**రేవంత్ రెడ్డి చొరవకు ధన్యవాదాలు**
**న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్**



**జగిత్యాల: మీడియా టుడే:జూన్ 2:**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల భద్రత, గౌరవం, స్వతంత్ర వృత్తి నిర్వహణ కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయమని న్యాయవాది, బీసీ సంఘం సంఘం అధికార ప్రతినిధి కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది ఉమా మహేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి, న్యాయ శాఖ మంత్రి, ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయవాదులు ప్రజలకు న్యాయం అందించడంలో కీలక పాత్ర పోషిస్తారనీ గుర్తు చేశారు. విధి నిర్వహణలో భాగంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న బెదిరింపులు, దాడులు, అవమానకర ఘటనలను నివారించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందాని తెలిపారు. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, న్యాయ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందనీ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఈ చట్టాన్ని అమలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా న్యాయవాదుల సంక్షేమం, వెల్ఫేర్ ఫండ్ బలోపేతం, యువ న్యాయవాదులకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. "న్యాయవాదుల భద్రతకు చట్టబద్ధ రక్షణ కల్పించడం ద్వారా ప్రభుత్వం న్యాయ వృత్తి గౌరవాన్ని మరింత పెంచిందాని , ఈ చట్టాన్ని తీసుకువచ్చిన ప్రభుత్వానికి తెలంగాణ న్యాయవాదుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ" న్యాయవాది ఉమా మహేష్ పేర్కొన్నారు.

# దేశంలో ఎబోలా కేసులు లేవు

**- అప్రమత్తంగా ఉండాలని సూచన**
**- ప్రయాణికులకు మార్గదర్శకాలు - కేంద్రం ముందస్తు చర్యలు**

**న్యూఢిల్లీ, జూన్ 2: మీడియా టుడే**

భారతదేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా వైరస్ కేసు కూడా నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అయితే ఆఫ్రికాలోని కొన్ని దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ముఖ్యంగా విదేశీ ప్రయాణికుల కోసం ప్రత్యేక మార్గదర్శకాలను విడుదల చేసింది. గత 21 రోజులలో ఎబోలా ప్రభావిత దేశాలకు వెళ్లిన వారు లేదా ఆ దేశాల మీదుగా ప్రయాణించిన వారు తమ ఆరోగ్య పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించుకోవాలని కేంద్రం సూచించింది. అలాంటి ప్రయాణికులు కొంతకాలం స్వీయ నిర్బంధంలో ఉండడం మంచిదని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. వ్యాధి



లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం పొందాలని హెచ్చరించారు.జ్వరం, తీవ్రమైన నీరసం, కండరాల నొప్పులు, తలనొప్పి, గొంతునొప్పి, వాంతులు, విరేచనాలు, చర్మంపై దద్దుర్లు లేదా కారణం లేకుండా రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య శాఖ సూచించింది. ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవడంతో పాటు వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపింది. అవసరమైన సమాచారం కోసం కేంద్ర హెల్ప్‌లైన్ నంబర్ 1075ను సంప్రదించాలని సూచించింది. ప్రస్తుతం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్నట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు వెల్లడించాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 17న దీనిని ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా ప్రకటించింది. ఈ వైరస్‌కు ఇప్పటివరకు పూర్తి స్థాయి ఆమోదిత టీకా లేదా నిర్దిష్ట చికిత్స అందుబాటులో లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని భారత ప్రభుత్వం పలు ముందస్తు చర్యలు చేపట్టింది. ఎబోలా ప్రభావిత దేశాలకు అనవసర ప్రయాణాలు చేయవద్దని పౌరులకు సూచించింది. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికుల ఆరోగ్య పరీక్షలను కట్టుదిట్టం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పరిస్థితిని సమీక్షించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని, అయినప్పటికీ అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, కానీ అప్రమత్తత మాత్రం తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు.

# ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం ప్రగతి మైదానంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా తెలంగాణ అమరవీరులకు ఘన నివాళు లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. వ్యవసాయ యాంత్రికరణ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల విలువైన ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వివిధ విద్యాసంస్థల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రగతి ప్రదర్శన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో తన క్యాంపు కార్యాలయం, ఐడీఓసీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

**జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి ప్రసంగించి వివిధ రంగాల్లో జరుగుతున్నా అభివృద్ధిని వివరించారు...**

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా పథకాలను అమలు చేస్తూ పెట్టుబడి సాయం, ఆర్థిక భరోసా కల్పిస్తోంది. వ్యవసాయ యాంత్రీకరణ, ప్రకృతి వ్యవసాయానికి కూడా ప్రోత్సాహం అందిస్తోంది.జిల్లా ఆయిల్ ఫామ్, కోకో సాగులో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవగా, బిందు సేద్య పథకం ద్వారా రైతులకు రాయితీలపై సేద్య పరికరాలు అందజేస్తున్నారు.సీతారామ ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతుండగా, ప్రధాన కాలువ ద్వారా నీటి విడుదల ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టు ద్వారా కొత్త ఆయకట్టుతో పాటు ఇప్పటికే ఉన్న సాగుభూములకు సాగునీటి వసతి కల్పించనున్నారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ పనులు కొనసాగుతుండగా, మధ్యతరహా, చిన్నతరహా నీటిపారుదల వనరులు మరియు చెక్‌డ్యాంల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందిస్తున్నారు.

**మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యం..**

జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో రూ.875 కోట్ల వ్యయంతో 127 రహదారుల పనులు చేపట్టగా, వాటిలో 48 పనులు పూర్తయ్యాయి. మరో 79 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి.జిల్లా సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, రవాణా సౌకర్యాల విస్తరణ లక్ష్యంగా పాండురంగాపురం--సారపాక రైల్వే లైన్ పనుల పూర్తి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం చర్యలు కొనసాగుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించేందుకు ప్ర్ భుత్వం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచింది. దీంతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో కామన్ మెనూ అమలు విజయవంతంగా కొనసాగుతోంది.

**విద్యారంగంలో నూతన సంస్కరణలు -- అంతర్జాతీయ స్థాయి విద్యకు ప్రాధాన్యం.**

ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లాలోని పాఠశాలల్లో కృత్రిమ మేధా (ూ×) విద్యను ప్రవేశపెట్టారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ూ× పాఠ్యాంశాన్ని బోధించనున్నారు. జిల్లాలోని 1,323 పాఠశాలల్లో 59 వేల మందికి పైగా విద్యార్థులకు పోషకాహార మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు ఈ విద్యా సంవత్సరం నుంచి అల్పాహార పథకాన్ని కూడా అమలు చేస్తున్నారు. విద్యా వారోత్సవాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.గిరిజన, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు కొత్తగూడెం, భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారు.అదేవిధంగా జిల్లా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తూ దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభించడం మరో ముఖ్య ఘట్టంగా నిలిచింది.

**ఆరోగ్యం, ఆహార భద్రతకు పెద్దపీట..**

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స పరిమితిని రూ.10 లక్షలకు పెంచారు. జిల్లాలో ఇప్పటివరకు 19,373 మంది లబ్ధిదారులకు వైద్య సేవలు అందించగా, ఇందుకోసం రూ.57.19 కోట్లు వ్యయం చేశారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా లక్షలాది మందికి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు ఆరోగ్య శిబిరాల ద్వారా విస్తృతంగా వైద్య సేవలు అందించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా వేలాది మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ద్వారా చిన్నారులకు టీకాలు వేశారు.పౌర సరఫరాల శాఖ ద్వారా జిల్లాలోని లక్షలాది మంది రేషన్ కార్డుదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నారు. రైతుల ప్రయోజనాల కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేశారు. అదేవిధంగా సన్న రకం వరి సాగు చేసిన రైతులకు ప్రోత్సాహకంగా బోనస్‌ను అందజేశారు.

**మహిళలు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం**

మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఇప్పటివరకు 5 కోట్లకు పైగా ప్రయాణాలను నమోదు చేశారు. అలాగే 1.55 లక్షల మందికి పైగా అర్హులైన లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్లు అందజేస్తూ ఇప్పటివరకు 8.17 లక్షల సిలిండర్లను పంపిణీ చేశారు.మహిళలు, శిశువులు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా 26 వేల మంది బాలికలకు లబ్ధి చేకూరగా, మిషన్ వాత్సల్య కింద అనాథ పిల్లలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక వాహనాలు, బ్యాటరీ వీల్‌చైర్లు, మొబైల్ బిజినెస్ సైకిళ్లను పంపిణీ చేశారు.పేదల సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోంది. తొలి విడతలో జిల్లాలో 17,988 ఇళ్లను మంజూరు చేయగా, రెండో విడత మంజూరు ప్రక్రియను కూడా ప్రారంభించింది.

**సంక్షేమ వసతిగృహాలు, విద్యార్థుల అభివృద్ధికి ప్రాధాన్యం..**

గిరిజన, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, ఆర్థిక సహాయం అందిస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని 306 ఆశ్రమ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, వసతి గృహాల్లో 24,345 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పోస్టుమెట్రిక్, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కింద నిధులు మంజూరు చేయడంతో పాటు ప్రతిభావంతులైన విద్యార్థులకు 30 ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేశారు. ఎస్సీ అభివృద్ధి శాఖ ద్వారా వసతిగృహాల్లో విద్యార్థులకు వసతి కల్పించడంతో పాటు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు, బెస్ట్ అవైలబుల్ స్కీమ్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతిగృహాలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో విద్యార్థులకు వసతి, పోషకాహారం అందించడంతో పాటు ఆర్‌టీఎఫ్, ఎంటీఎఫ్, ఈబీసీ పథకాల కింద ఉపకార వేతనాలు చెల్లిస్తున్నారు. అలాగే 288 మంది గీత కార్మికులకు భద్రతా కిట్లు పంపిణీ చేశారు.

**మైనార్టీ సంక్షేమ శాఖ...**

మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 6 గురుకుల పాఠశాలలు,6 గురుకుల కళాశాలలో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేపడుతున్నాము. ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి ఒక లక్షా 25 వేలు ఖర్చు చేయబడుతుంది. 2 వేల 756 మంది విద్యార్థులకు ఇప్పటివరకు ఒక కోటి 26 లక్షల రూపాయల ఉ పకార వేతనాలు మంజూరు చేయడం జరిగింది. షాది ముబారక్ క్రింద 269 మందికి 2 కోట్ల 69 లక్షలు మంజూరు చేయడం జరిగింది.

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ:**


ఈ ఆర్థిక సంవత్సరంలో 32.52 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యాన్ని అధిగమించి 33.05 లక్షల పని దినాలు సృష్టించారు. ఉపాధి హామీ పనుల కింద కార్మికులకు రూ.86.25 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.57.73 కోట్లు వ్యయం చేశారు.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 25.60 లక్షల మొక్కల నాటకం లక్ష్యంగా పెట్టుకోగా, 470 పంచాయతీ నర్సరీల్లో 38.25 లక్షల మొక్కలను పెంచుతున్నారు. అలాగే 1,858 వ్యక్తిగత మరుగుదొడ్లు, 18 సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు.మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా 11,161 మందికి పాడి పశువుల పెంపకం, కోళ్ల పెంపకం, మిల్క్ పార్లర్లు, క్యాంటీన్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేశారు.చేయూత పింఛన్ పథకం కింద 1,13,715 మందికి ప్రతి నెల రూ.25.69 కోట్లు పంపిణీ చేస్తున్నారు. గ్రామ సమాఖ్యల బలోపేతానికి 321 భవనాల నిర్మాణానికి రూ.32.10 కోట్లు మంజూరు చేశారు.

**మహిళా శక్తి**

జిల్లాలో 4,347 స్వయం సహాయక సంఘాలు, 167 ప్రాంత సమాఖ్యలు, 4 పట్టణ సమాఖ్యలు పనిచేస్తున్నాయి. 2025-26 సంవత్సరంలో 1,276 స్వయం సహాయక సంఘాలకు రూ.172.10 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు మంజూరు చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద 9 ఆర్టీసీ బస్సులు మంజూరు చేశారు.క్యాంటీన్లు, మీ సేవా కేంద్రాలు, సంఘ వ్యాపారాలు, వ్యక్తిగత వ్యాపారాల కోసం రూ.22.05 కోట్లతో 30 యూనిట్లు, సూక్ష్మ వ్యాపారాల కోసం రూ.106 కోట్లతో 516 యూనిట్లకు రుణాలు అందించారు. అలాగే పీఎం స్వానిధి పథకం కింద వీధి వ్యాపారులకు రూ.11.03 కోట్ల రుణాలను బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డిఆర్ఓ పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ . రాజేష్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి , తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.ఎంతోమంది త్యాగాలు,సుదీర్ఘ పోరాటం తర్వాతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో శాంతిభద్రతలను కాపాడుతూ కీలక పాత్ర పోషించిన పోలీసు వ్యవస్థ సేవలు ఎప్పటికీ మరువలేము అని అన్నారు




# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వం లక్ష్యం : సర్పంచ్ దున్న శ్రీనివాస్



నడిగూడెం,జూన్02(మీడియా టుడే)-:
తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 13 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణను దేశంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిపేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు.మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్ ,పోలబోయిన విజయ నాగరాజు,బాణాల సతీష్ కుమార్,కాసాని సతీష్ శైలజ, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు, విశ్రాంత ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు,ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ సిబ్బంది, బిఆర్ఎస్,తెలుగుదేశం, సిపిఎం పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్



**జగిత్యాల మీడియా టుడే జూన్ 2**
జగిత్యాల పట్టణంలోని స్థానిక మోతే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భారత క్రికెట్ మాజీ కెప్టెన్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ మరియు జగిత్యాల ఎమ్మెల్యే విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ జిల్లా లో 33 మండలాలు ఐదు మున్సిపాలిటీలలో ముస్లిం మైనార్టీల జనాభా ఎక్కువగా ఉందని వారి సంక్షేమానికి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని కోరారు.. 12వ తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనందుకు జిల్లాకు వచ్చిన భారత క్రికెట్ మాజీ కెప్టెన్ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా మంత్రులు లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్, స్థానిక శాసనసభ్యులు సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత గత ప్రభుత్వం కన్నా గొప్పగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని అన్నారు..విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు వారు కోరిన స్థలమే ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు..
ఈ సందర్భంగా జగిత్యాలలో మైనార్టీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మైనార్టీ శాఖ మంత్రి అజరుద్దీన్ కోరారు జగిత్యాల మతసామరస్యానికి పెట్టింది పేరని శాంతియుత వాతావరణం లో జగిత్యాల ప్రజలు జీవిస్తారని అన్నారు..

**అజారుద్దీన్ కు ముఖ్యమంత్రి మంచి అవకాశం కల్పించారు..**

మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మైనార్టీల సమస్యల పరిష్కారానికి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ కృషి చేయాలని ఆయన మంచి క్రికెటర్ ఏ కాకుండా మంచి మనసున్న వ్యక్తి అని మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయించాలని అన్నారు..


**ఈద్గా మరియు స్మశాన వాటికకు స్థలం మంజూరు చేయిస్తా.. అజరుద్దీన్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనేందుకు జగిత్యాలకు వచ్చిన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మైనార్టీ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని నా దృష్టికి వచ్చింది దాన్ని పరిష్కరిస్తానని అంతే కాకుండా మైనార్టీ విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయిస్తానని ఈద్గా మరియు స్మశానవాటికల కొరకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి స్థలం మంజూరు చేయిస్తానని మైనార్టీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల బాలులకు మరియు బాలికలకు మంజూరు చేయించేందుకు ఉప ముఖ్యమంత్రి తో మాట్లాడతానని అన్నారు..తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అందరికీ నివాళులు అర్పిస్తున్నానని, మతసామరస్యంలో జగిత్యాల రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శప్రాయంగా ఉందని కొనియాడారు..వీలు చూసుకుని ధర్మపురికి వస్తానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మాట ఇచ్చారు..ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమ్మిండ్ల వాణి-శ్రీనివాస్, మన్సూర్, కొత్త మోహన్ , బాగోజి ముఖేష్ ఖన్నా, మరియు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకావిష్కరణ చేసిన ఎస్పీ రోహిత్ రాజు**

**- శౌర్య, ఉత్తమ సేవా పతకాలు పొందిన పోలీసు అధికారులకు అభినందనలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగా ఏర్పడిందని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం అందించడంలో ముందుండాలని, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ పతకాలలో జిల్లాకు చెందిన చర్ల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆపరేషన్స్) బి. రవికి శౌర్య పతకాలు లభించినందుకు ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే కఠిన సేవ, ఉత్తమ సేవ, సేవా పతకాలు అందుకున్న ఇతర పోలీసు అధికారులు, సిబ్బందిని కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు -బీసీ సెల్ అధ్యక్షులు థోండి రమణ

**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా జూన్ 2 :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు, త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిద్దాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తూ రైతులు, మహిళలు, యువత, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, ఆరోగ్య సేవల విస్తరణ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, మహిళా సంఘాల ఆర్థిక సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. మహిళా సంఘాలకు భూములు, రుణాలు, వ్యాపార అవకాశాలు కల్పించే కార్యక్రమాలు చేపట్టబడుతున్నాయి అలాగే తెలంగాణను భవిష్యత్తులో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, మెట్రో విస్తరణ, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధిస్తుంది. అమరవీరుల ఆశయాల సాధనే మన లక్ష్యం ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయంతో తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్దామని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండవ సారీ ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభిస్తున్నట్టు ఆయన తెలుపుతూ తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఏటూరునాగారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పతాకాన్ని ఆవిష్కరించిన ఏటూరునాగారం టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ**



**ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం జూన్02( మీడియా టుడే)**
ఏటూరునాగారంమండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం మండల టౌన్ యూత్ ప్రెసిడెంట్ బండారు లక్కీ గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండారు లక్కీ గారు మాట్లాడుతూ.. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మండల ప్రజలందరికీ, యువతకు ఆయన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**
రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి.. జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్ లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి ఇందిరమ్మ జీవిత బీమా పథకం

### మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురు మామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**
ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మూడు కార్యక్రమాలు తీసుకుందితెలంగాణ లో ఉన్న ప్రతి పౌరుడికి ఇందిరమ్మ జీవిత భీమా పథకం తీసుకొచ్చింది. ప్రతి కుటుంబానికి అండగా ఉండేలా కార్యక్రమాన్ని అమలు చేశాం 2 లక్షల పెన్షన్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారులకు కవులు, కళాకారులు,గుర్తింపు గౌరవాన్ని ఇచ్చేలా గుర్తింపు కమిటీ ఏర్పాటు చేసి వారిని గుర్తించడానికి భవిష్యత్ లో తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించుకోవడంఅంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.సకల జనులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ కేసులు, దాడులు నష్టపోయిన వారిని గౌరవించి గుర్తించే కార్యక్రమం తీసుకుంటున్నాం.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో మొదటి దశలో ఒక్కో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడం జరిగింది.రెండవ దశలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఆసిఫాబాద్ లో ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం వ్యవసాయ అధికారులు,రైతులతో సమావేశం త్వరలోనే ఏర్పాటు చేస్తాంజిల్లాలో సంవత్సరానికి లక్షా 50 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అవసరం కానీ ఇక్కడ 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుంది.రైతులు మనకు అవసరమైన సన్న బియ్యం పండించేలా విత్తనాల నుండే అవగాహన కల్పిస్తాం.ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం మన దగ్గర నర్మేట లో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభమైంది.ప్రతి ఉద్యోగి జర్నలిస్ట్ లు ప్రతి ఒక్కరు ఏకకాలంలో మొక్కలు నాటేలా గ్రామగ్రామ నా ప్రణాళికలు రూపొందిస్తున్నాంమా నియోజకవర్గంలో ప్లాంటేషన్ పై ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకున్నాం రాష్ట్ర వ్యాప్తంగా అలాంటి కమిటీ వేసేలా ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు

# కోహెడ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం : సర్పంచ్ బందెల సుజాత

**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**
సిద్ధిపేట జిల్లా కోహెడ మండలం కోహెడ గ్రామ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ మాట్లాడుతూ. కోహెడ గ్రామ అభివృద్ధి ముందంజలో గ్రామాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని ఆమె అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి గత కొద్ది నెలలుగా కోహెడ గ్రామపంచాయతీ సర్పంచ్ బందెల సుజాత ఆధ్వర్యంలో కనిపిస్తుంది అని ప్రజలు తెలిపారు. గ్రామ సర్పంచిగా నా బాధ్యత నెరవేర్చుకుంటూ తాను రోజుకు 12గంటలు ప్రజలతో మమేకమై 12 వార్డుల లో ఏ సమస్యలున్న వెంటనే తీర్చడం వెనుక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కోహెడ గ్రామంలో వార్డ్ మెంబర్లు ఏ పని చెప్పిన కాదనకుండా తక్షణమే వాటిని పరిష్కరించడం ఒక కోహెడ సర్పంచ్ బందెల సుజాత- బాలకిషన్ కి చెందింది. గత ప్రభుత్వంలో ఏడు సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి ఇప్పుడు కనిపిస్తుందని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. విద్యావంతురాలైన కోహెడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ రోజు 12గంటల వ్యవధి లో నిద్రాహారాలు మాని తనకు తోచిన వార్డులో తోచిన పనిని గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామ సమస్యలను పరిష్కరిస్తూ 12 వార్డ్ మెంబర్లు చెప్పిన విధంగా వారి-వారి వార్డులలో వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతూ. యువ రక్తాన్ని తనంటే ఏంటో నిరూపించుకోవడం జరుగుతుందని ప్రజలు తెలిపారు.గతంలో ఏదైనా జరగొచ్చు గత ఏడు సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి ఇప్పుడు కొద్ది నెలలు లో చేసి చూపిస్తున్నారని ప్రజలు కోహెడ సర్పంచ్ బందెల సుజాత-బాలకిషన్ అభినందిస్తున్నారు. తన మన అని అభిప్రాయం లేకుండా కుల మతాలకు అతీథంగా సేవ చేస్తూ ప్రజా మార్గంలో నడుస్తూ తనకు ప్రజలు కట్టిన పట్టాన్ని నిరూపిస్తూ ముందుకు సాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ఒక్క ఫోన్ కాల్ చేసి చెప్పిన వెంటనే పరిష్కారం చేస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. ఈ లాంటి సర్పంచును గతంలో ఎన్నడూ చూడలేదని ప్రజలు సంతోషపడుతున్నారు.ఏడు



సంవత్సరాల క్రితం ముగిసిన,ఐదు సంవత్సరాల అభివృద్ధి ఏమి చెందలేదని ప్రజలు వాపోతున్నారు. కొద్ది నెలలైనా అధికారం చేపట్టి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ..చెప్పిన వెంటనే తక్షణమే తన కర్తవ్యం గా తన ఇంటి సమస్యగా తీసుకొని తానున్నానంటూ ముందుకు వెళుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని, ప్రజలు సర్పంచ్ అంటే ఇలాగే ఉండాలని చూసి నేర్చుకోవాలని ఇతర గ్రామాలకు చెందిన గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. తక్షణమే అర్ధరాత్రి అయిన అపరాత్రైన అని కాకుండా తనకు ఫోన్ కాల్ చేసిన వెంటనే కోహెడ ప్రజలకు ఐదు నిమిషాలు,పది నిమిషాల్లో అందుబాటులో ఉండి అక్కడ సమస్యను పరిష్కరించడం తన యువ రక్తాన్ని నిరూపిస్తూ ఒక యువకురాలు గా కోహెడ సర్పంచ్ అయితే ఎలా ఉంటారో అని నిరూపిస్తూ ముందుకు సాగుతూ వెళ్తున్నారు. ప్రజలు తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ బందెల సుజాత-బాలకిషన్ ఇలాగే రాబోయే ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని తాను ప్రజల సమక్షంలో తెలుపుతూ ప్రజలతో అనునిత్యం ప్రజలతో మమేకమై ప్రజలలో ఒకరిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ. తాను ఇలాగే ముందుకు సాగుతానని కేంద్రం ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను,రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను మన గ్రామపంచాయతీకి సద్వినియోగం చేస్తూ కోహెడ 12 వార్డులకు వాటిని వినియోగిస్తూ అనుక్షణం ప్రజల కోసం పనిచేస్తానని ఆమె తెలిపారు. డ్రైనేజీ సమస్యలు గానీ, ముండ్ల పొదలు తొలగించడంలో గాని తనకున్న బడ్జెట్ ను ఉపయోగించి తక్షనే పరిష్కరిస్తాన్ని ఆమె ప్రజల సమక్షంలో తెలిపారు. ప్రజలు తనను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు కోహెడ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ములుగు మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

### జాతీయ పతకాన్ని అవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి



**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర గీతం, జాతీయ గీతాలాపన నిర్వహించి తెలంగాణ ఆవిర్భావ స్ఫూర్తిని చాటారు.అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ చైర్‌పర్సన్‌ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు అమరులకు నివాళి తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే సాకారమైందని కొనియాడారు.అభివృద్ధిలో భాగస్వామ్యంరాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, గ్రామీణ-పట్టణ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, సమాజ పురోగతికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. హాజరైన ముఖ్య ప్రముఖులుదేశభక్తి, రాష్ట్రాభిమాన భావాలతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారుమున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డిమున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియ షహీన్‌నాయకులు రియాజ్ మీర్జామున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు

# గోవిందరావుపేటలో అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన

### రూ. 8 కోట్ల నిధులతో రహదారి విస్తరణ, వంతెన నిర్మాణం

### హాజరైన అదనపు కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు



**ములుగు జిల్లా (గోవిందరావుపేట మండలం)జూన్02 (మీడియా టుడే)**
ములుగు జిల్లా గోవిందరావుపేట మండల పరిధిలో రూ. 8 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మంగళవారం ఘనంగా శంకుస్థాపన చేశారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎంఆర్ఆర్ (వీ==) నిధుల కింద ఈ పనులను మంజూరు చేశారు. 163 జాతీయ రహదారి (చీఎ 163) నుంచి రాఘవపట్నం వరకు రోడ్డు విస్తరణ పనులతో పాటు, జంపన్న వాగుపై నూతన వంతెన నిర్మాణ అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క ఇక్కడ భూమిపూజ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాఘవపట్నం రోడ్డు విస్తరణ, జంపన్న వాగు వంతెన నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు రవాణా ఇబ్బందులు శాశ్వతంగా తొలగిపోతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్ణీత కాలవ్యవధిలోగా, నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పెద్ద సంఖ్యలో హాజరైన అధికారులు, నేతలుఈ శంకుస్థాపన మహోత్సవంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.వీరితో పాటు రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, జిల్లా పంచాయతీ అధికారి (ఞూ) వెంకయ్య, హౌసింగ్ పీడీ (ౄణ), స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**లబ్ధిదారులకు పథకాలు పంపిణీ - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సందేశాన్ని వినిపించారు అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

**స్టాళ్ల పరిశీలన**

అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆద్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పి నాగేంద్రాచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జాతీయ జెండాను ఆవిష్కరించి జిల్లా ప్రజలకు , పోలీస్ అధికారులకు , సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.ప్రజల భద్రత, శాంతి పరిరక్షణ కోసం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,ఏ.ఓ పద్మ,సి.ఐ శ్రీనివాస్, నాగేశ్వరరావు ,వెంకటేష్,రవీందర్,మొగిలి,రవి, ఆర్.ఐ లు మధుకర్, సురేష్, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**ములుగు జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి**



**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 02( మీడియా టుడే)**

తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ములుగు జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుజగారితో కలిసి ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాతో పాటు, పార్టీ గులాబీ జెండాను వారు ఘనంగా ఆవిష్కరించారుఈ సందర్భంగా కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు సంయుక్తంగా మాట్లాడుతూ.. మన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ సంబరాలు పండుగలా జరుగుతున్నాయని తెలిపారు. నాడు ప్రాణాలకు తెగించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మన తెలంగాణ జాతి పిత, గౌరవనీయులు కేసిఆర్ గారి స్ఫూర్తితో మన అస్తిత్వాన్ని చాటుతూ ఊరూరా గులాబీ జెండా రెపరెపలాడిందని కొనియాడారు.ఈ సందర్భంగా కేసిఆర్ గారు ముఖ్యమంత్రిగా చేసిన అద్భుతమైన అభివృద్ధిని, సంక్షేమ కార్యక్రమాలను వారు గుర్తు చేసుకున్నారు. కేసిఆర్ గారు కేవలం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, పదేళ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిపారని కొనియాడారు.రైతు బాంధవుడు 'రైతుబంధు', 'రైతుబీమా' పథకాలతో రైతులకు కొండంత అండగా నిలిచారని, ఉచిత విద్యుత్ అందించి ఎండకాలంలోనూ ఎండిపోని పచ్చటి పొలాలను తయారు చేశారని గుర్తు చేశారుభగీరథుడి ప్రగతి కాళేశ్వరం లాంటి అద్భుత ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు నీళ్లిచ్చిన అపర భగీరథుడు కేసిఆర్ గారు అని, 'మిషన్ భగీరథ' ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించిన మహానుభావుడని కొనియాడారు.ఇంటింటికీ సంక్షేమం 'ఆసరా' పింఛన్లతో అవ్వాతాతలకు, 'కళ్యాణలక్ష్మి', 'షాదీముబారక్' పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెద్దన్నలా నిలిచారని ప్రశంసించారు.విద్య, వైద్య రంగాలు గురుకుల విద్యాలయాల ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ఉచిత విద్యను అందించారని, 'కేసిఆర్ కిట్' తో ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు.నాడు కేసిఆర్ గారు అహోరాత్రులు శ్రమించి నిర్మించిన బంగారు తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, పార్టీ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.మన జెండా మన గడ్డ మన తెలంగాణ అనే నినాదంతో జిల్లాలోని గులాబీ సైనికులు, తెలంగాణ ఉద్యమకారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, గ్రాజా చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సంబరాలను విజయవంతం చేసినందుకు వారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఫలాలు ప్రజలకు అందలేదు: ఫణీంద్ర

**- రాష్ట్ర అభివృద్ధికి బీజేపీకి ప్రజలు మద్దతు ఇవ్వాలి**

**ఉప్పల్‌లో నాయకుల సమావేశంలో పిలుపు**

**ఉప్పల్, మే 6 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాలతో సాగిందని, అయితే రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఆ ఆశయాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణీంద్ర అన్నారు. ఉప్పల్‌లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువత, ప్రజలు చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఉద్యమ లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి మద్దతు ఇస్తే తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు, ముడిబోయిన ప్రసన్న, సీనియర్ నాయకులు ధర్దరెడ్డి, బలవంత్ చారి, సోలేటి భూపాల్, బాజాపల్లి శ్రీనివాస్, ఫకీర్ సన్నిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు పంజాల ప్రశాంత్ కుమార్ గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షుడు అంజి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ముదిలె పద్మ, యువ మోర్చా అధ్యక్షుడు అడెపు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జయరాం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అమరేందర్‌తో పాటు వెంకట్ ముడిబోయిన, సుధీర్, శివకుమార్, రాజేందర్, ఎనోడ్ కుమార్, అబ్రహాం, సుమన్ రావు, సతీష్, జస్పిర్, జ్యోతి, పూజా, శారద, మాధవి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## ములుగు జిల్లా మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ రేగ కల్యాణి**

**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటాలు, ఎందరో



అమరవీరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. జిల్లా ప్రజలకు, రైతులకు, మార్కెట్ కమిటీ సిబ్బందికి ఆమె తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా మార్కెట్ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, కమిటీ డైరెక్టర్లు అలోత్ దేవ్ సింగ్, రసపుత్ సీతారాం, సమ్మయ్యలతో పాటు మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, మల్టీ పర్పస్ వర్కర్లకు రక్షణ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ, జనుము, పిల్లిపెసర విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా 1,400 క్వింటాళ్ల జీలుగ, 50 క్వింటాళ్ల జనుము, 50 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలను పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు.అనంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య పరిరక్షణ కోసం నిరంతరం శ్రమిస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రత్యేక రక్షణ కిట్లను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కిట్లలో ఒంటి సబ్బులు, బట్టల సబ్బులు, నూనె, మాస్కులు, చేతి తొడుగులు, గమ్ బూట్లు, షాంపూలు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు.

## సెల్ ఫోన్ లను అప్పగించిన సీఐ. సత్యనారాయణ గౌడ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 2 :**

ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి సెల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులకు 7 సెల్ ఫోన్ లను అప్పగించడం జరిగింది. ఇందులో భాగంగా మూడు సంవత్సరాల క్రితం 3 సెల్ ఫోన్ లు అదేవిధంగా సంవత్సరం క్రితం 1 సెల్ ఫోన్ ఐదు నెలల్లోపు 3 సెల్ ఫోన్ లు బాధితులకు అందించడం జరిగింది. పోగొట్టుకున్న సెల్ ఫోన్ బాధితులు శ్రీకాంత్, కామెడీ సుధాకర్, ప్రమోద్, షేక్ మహబూబ్ సుభాని, మమ్మద్ నదీమ్, నర్సోజి, ఆకాశ్ లను సిఐ సత్యనారాయణ గౌడ్ వారి యొక్క సెల్ ఫోన్ లను అప్పగించారు.

## ములుగు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్మన్ భానోత్ రవిచందర్**

**ములుగు మున్సిపాలిటీ జూన్02 ( మీడియా టుడే)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, యువ మరియు డైనమిక్ నాయకుడు భానోత్ రవిచందర్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సమాజంలో ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉంటూ, అందరి కష్టాలను తన కష్టాలుగా భావించి సేవ చేసే ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందిన భానోత్ రవిచందర్ గారు జెండా ఎగురవేసిన అనంతరం జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ వేడుకల్లో పలువురు ముఖ్య నాయకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు:మావురపు తిరుపతి రెడ్డి ములుగు మాజీ ఎంపీటీసీ జక్కుల రేవంత్ యాదవ్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడుఅభినయ్ చారి ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడుముఖ్య నాయకులు విజయ్ యాదవ్, మొగిలి, ప్రభు, రాకేష్, ప్రతాప్ మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ములుగు మున్సిపాలిటీలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**జాతీయ పతకాన్ని అవిష్కరించిన**

**మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి**

**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు మున్సిపాలిటీ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర గీతం, జాతీయ గీతాలాపన నిర్వహించి తెలంగాణ ఆవిర్భావ స్ఫూర్తిని చాటారు. అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ చైర్‌పర్సన్‌ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు అమరులకు నివాళి తెలంగాణ రాష్ట్రం అనేక మంది అమరవీరుల త్యాగాలు, ప్రజల దీర్ఘకాల పోరాటాల ఫలితంగానే సాకారమైందని కొనియాడారు.అభివృద్ధిలో భాగస్వామ్యంరాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, పారదర్శక పాలన, గ్రామీణ-పట్టణ సమగ్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. అభివృద్ధి చెందిన తెలంగాణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, సమాజ పురోగతికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. హాజరైన ముఖ్య ప్రముఖులుదేశభక్తి, రాష్ట్రాభిమాన భావాలతో విజయవంతంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారుమున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డిమున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియ షహీన్‌నాయకులు రియాజ్ మీర్జామున్సిపల్ కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు

# 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ సమర్థవంతంగా అమలు చేయాలి

**గ్రామ/వార్డు సభలను విజయవంతం గా నిర్వహించాలి.**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు...జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను అన్ని జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. పర్యావరణ వారోత్సవాలు, గ్రామ/వార్డు సభల నిర్వహణ, ఓటర్ జాబితా సవరణ, వర్షాకాల సన్నద్ధత అంశాలపై సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 4, 6, 8, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలు, ఓటర్ జాబితా సవరణ ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పంటల మార్పిడి విధానాలు, వర్షాకాల సన్నద్ధత, కాలువల శుభ్రత, వరద నియంత్రణ చర్యలు, పరిశుభ్రత కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.ఐడీఓసీ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామ, వార్డు సభల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టామని, ఓటర్ జాబితా సవరణ, పంటల మార్పిడి, వర్షాకాల సన్నద్ధత, పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కల పెంపకం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సీపీఓ సంజీవరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామం సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)** స్వచ్ఛ గ్రామం సురక్షిత జలవాయు ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2026 సందర్భంగా నిర్వహిస్తున్న "స్వచ్ఛ గ్రామం -- సురక్షిత జలవాయు" ప్రచార కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నాలుగు రకాల వ్యర్థాల వర్గీకరణపై రూపొందించిన అవగాహన బ్రోచర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ ద్వారా సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇంటి వద్దనే చెత్తను తడి, పొడి,ఇతర వ్యర్థాలుగా వేర్వేరుగా వర్గీకరించడం ద్వారా గ్రామాల్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నాలుగు రంగుల నీలం, ఆకుపచ్చ, ఎరుపు, నలుపు వినియోగంపై ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణ సమతుల్యతకు ఎంతో అవసరమని అన్నారు.జూన్ 1 నుంచి 5 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాల్లో ప్రజలు, యువత, మహిళా సంఘాలు, గ్రామ పంచాయతీలు చురుకుగా పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం 2026 పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడంలో విశిష్ట కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. సిద్ధార్థ రెడ్డిని మంత్రి అనసూయ సీతక్క శాలువాతో సన్మానించి అభినందించారు.కాలుష్య నియంత్రణ బోర్డు తెలంగాణ రాష్ట్రం పరిధిలోగల నేషనల్ గ్రీన్ కాప్స్ ఆధ్వర్యంలో, జిల్లాలో విద్యార్థుల ప్రతిభా వికాసం కోసం వేసవి సెలవుల్లో విజయవంతంగా సమ్మర్ క్యాంపులను నిర్వహించిన మూడు ఉత్తమ సమ్మర్ క్యాంపులు నిర్వహించిన పీఎంశ్రీ టీజీ ఎంఎస్ బండారుపల్లి, కేజీబీవీ జవహర్ నగర్ మరియు పి.ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ ఏటూర్ నాగారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేసి సత్కరించారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించిన పర్యావరణ పరిరక్షణ అంశాలపై గోడ పత్రికను మంత్రి ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన హరిత తెలంగాణ నిర్మాణానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు.

# ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక









**ములుగు, జూన్ 02(మీడియా టుడే)** ములుగు జిల్లా రెవెన్యూ ల్యాండ్ లైసెన్స్ సర్వేయర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 31-05-2026 నాడు ఈ సందర్భంగా అసోసియేషన్ సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి మరియు సభ్యుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది.న్యూతన కార్యవర్గ వివరాలుముఖ్య పీఠాలుఅధ్యక్షులు: శ్రీ గట్ల తేజేశ్వర్వర్కింగ్ ప్రెసిడెంట్: శ్రీ బద్ది బుచ్చిబాబుగౌరవ అధ్యక్షులు: గుర్రం సతిరెడ్డి, నరేంద్రచారిఉపాధ్యక్షులు కార్యదర్శులుఉపాధ్యక్షులు: శ్రీ బోనగాని సందీప్, శ్రీ గజ్జెల ఆనంద్ప్రధాన కార్యదర్శులు: శ్రీ ఈరెల్లి మనోహర్, శ్రీ బి.బాలరాజు నాయక్ఆర్గనైజింగ్ సెక్రటరీలుకిషోర్ పొడల, డికొండ భరత్ఇతర బాధ్యతలుఖజాంచీలు శ్రీ యార కిషన్, శ్రీ రేల్ల రవితేజఅధికార ప్రతినిధులు: శ్రీ మిద్దెమిది భార్గవ్, శ్రీ పాయం నిశాంత్స్పెషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీ పవన్ దేవునూరి మహిళా కోఆర్డినేటర్లుశ్రీమతి అనూష శ్రీమతి స్వప్నశ్రీమతి రాధిక శ్రీమతి సుజాతకార్యవర్గ సభ్యులుశ్రీ శశాంక్, శ్రీ నరేష్, శ్రీ దిలీప్, శ్రీ బండి వెంకటేష్,శ్రీ ప్రమోద్, శ్రీ శ్రీను, శ్రీ సత్యం, శ్రీ రాజ్‌కుమార్, శ్రీ ప్రశాంత్, శ్రీ ప్రభాకర్.సమిష్టి కృషితో ముందుకెళ్తాంఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. కొత్త కమిటీ నేతృత్వంలో సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి సమిష్టిగా కృషి చేస్తామని నూతన ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ నూతన కార్యవర్గం అసోసియేషన్‌ను మరింత పురోగతి పథంలో నడిపిస్తుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐటీడీఏలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఐటిడీఏ పీఓ బి. రాహుల్**

**గిరిజన సమగ్ర అభివృద్ధికి ఐటిడీఏ కట్టుబడి ఉంది - పీఓ**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఐటిడీఏ భద్రాచలం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఎన్నో త్యాగాలు, ఉద్యమాల ఫలితంగా ఏర్పడిందని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం గిరిజనుల అభివృద్ధికి విద్య, వైద్యం, మౌలిక వసతులు, స్వయం ఉపాధి, సాగునీరు, తాగునీటి రంగాల్లో విశేష పురోగతి సాధించామని తెలిపారు.గిరిజన విద్యా రంగంలో ఉద్దీపకం వర్క్‌బుక్స్, ప్రతిభా ప్రోత్సాహక పరీక్షలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని పేర్కొన్నారు. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 90.88 శాతం ఉత్తీర్ణత సాధించగా, 19 గిరిజన విద్యాసంస్థలు 100 శాతం ఫలితాలు నమోదు చేశాయని తెలిపారు.గిరిజన గురుకుల విద్యార్థులు ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి ప్రతిష్టాత్మక కోర్సుల్లో సీట్లు సాధించారని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసినట్లు వెల్లడించారు.భద్రాచలంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజియం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోందని, ఇప్పటివరకు దాదాపు 1.95 లక్షల మంది సందర్శించినట్లు తెలిపారు. మ్యూజియం అభివృద్ధికి కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ రూ.1 కోటి మంజూరు చేసిందన్నారు. భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులు, స్వయం సహాయక సంఘాలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెట్ కల్పిస్తున్నామని, మధ్యవర్తుల జోక్యం లేకుండా గిరిజనులకు ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.అదేవిధంగా కోయ ఇలవేల్పుల చరిత్రను సేకరించి పుస్తక రూపంలో ప్రచురించడం, గిరిజన సంస్కృతి పరిరక్షణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. గిరిజన సంక్షేమానికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా తనకు "ఆదివాసి వికాస రత్న" బిరుదు లభించడం గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఆర్‌సీఓ గురుకులం అరుణకుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు.**

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు.అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, జిల్లా అదనపు కలెక్టర్లు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి ఇంచార్జీ ఆర్డీవో ప్రతాప్, ప్రజా ప్రతినిధులు, స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి కాలనీలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత




**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 2 :** ఆర్మూర్ పట్టణంలో మంగళవారం మహాలక్ష్మి కాలనీలో మన కాలనీ మన భద్రత మన బాధ్యత అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆర్మూర్ టౌన్ ఎస్ హెచ్ ఓ సత్యన్నారాయణ గౌడ్, ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని మహాలక్ష్మి కాలనీలో ట్రాఫిక్ నియమాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాల కార్యక్రమాలపై సి సి కెమెరాల అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీ అధ్యక్షులు బి ఆర్ కె రాజు, మోహన్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- అమరవీరులకు నివాళులు**

**తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించిన బీఆర్ఎస్ నాయకులు**



**ఉప్పల్, జూన్ 2 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మల్లాపూర్ డివిజన్‌లోని ఎలిఫెంట్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్ సేవలను స్మరించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానానికి జూన్ 2 చారిత్రాత్మక రోజని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉద్యమకారులు, పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం, జూన్ 3, 2026

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టం : మీడియా టుడే , జూన్ 02 :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ కార్యాలయ ఆవరణలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కమీషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు.?అదేవిధంగా,కమిషనరేట్ పరిపాలన కార్యాలయం సిపిఓ వద్ద అడిషనల్ డీసీపీ అడ్మిన్ వెంకటరమణ జాతీయ జెండాను ఎగురవేశారు.? పతాకావిష్కరణ అనంతరం పోలీస్ కమిషనర్ మరియు ఉన్నతాధికారులు సిబ్బందికి, అధికారులకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లను పంపిణీ చేశారు.?శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ,ప్రజల రక్షణలో కరీంనగర్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలియజేసారు.ఈ వేడుకల్లో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, పలువురు పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, ఆర్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 02 :**



మంగళవారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి జెండా ఎగురవేయడం జరిగింది . అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఊట్కూరి రాధ కృష్ణ రెడ్డి,కమిటీ సభ్యులు సాన వేణు, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డి. క్రిష్ణ మూర్తి మరియు జి. ఓంకార్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన బన్నాల గీత

### - చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లలో జెండాల ఆవిష్కరణ

**ఉప్పల్, జూన్ 2 (మీడియా టుడే ప్రతినిధి):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిల్కానగర్, బీరప్పగడ్డ డివిజన్లలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీత ఆధ్వర్యంలో జాతీయ జెండా, బీఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు.అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గాలిపల్లి జడ్పీ ఎచ్ ఎస్ క్రీడా మైదానంలో సమ్మర్ క్యాంపు విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**

ఇల్లంతకుంట మండలం గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి అనుమతితో వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు నేతృత్వంలో గత నెల రోజుల నుండి నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా సుమారు 20 వేల రూపాయల విలువగల 60 మంది విద్యార్థులకు కరీంనగర్ లోని నోవా హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ రఘురాం రెడ్డి మరియు బద్ధం శేఖర్ రెడ్డి సర్పంచ్ గాలిపల్లి వారు క్రీడా దుస్తులను మంగళవారం రోజున బహుకరించారు అనంతరం సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామీణ విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని క్రీడలు భవితకు నిచ్చెన లాంటివని సమ్మర్ క్యాంపును విద్యార్థులు వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్ ఉప సర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్ వార్డు సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు సానబాబు మరియు ఉపాధ్యాయ బృందము సీనియర్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మహిళల సాధికారతే సమగ్ర అభివృద్ధికి పునాది**

**మహిళా సంఘాలకు రూ.26 కోట్లకు పైగా రుణాల మంజూరు**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా జూన్02( మీడియా టుడే)**

మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళలు ఆర్థిక సాధికారత సాధించడం ద్వారానే సమగ్ర అభివృద్ధికి బలమైన పునాదిగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారతకు ఊతమిచ్చేలా వివిధ పథకాల కింద రూ. 26 కోట్లకు పైగా ఆర్థిక సహాయం, రుణాలు, ప్రోత్సాహకాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎం పి బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావుతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 210 స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ. 20. 50 కోట్ల రుణాలను, 2024-25 ఖరీఫ్,రబీ, సీజన్, 2025-26 ఖరీఫ్ సీజన్లలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలక పాత్ర పోషించిన 59 గ్రామ సంస్థలకు మార్కెటింగ్ కమిషన్ రూ. 1. 89 కోట్లను అందజేశారు. గ్రామీణ కుటుంబాల ఆదాయ వృద్ధి లక్ష్యంగా అమలు చేస్తున్న రశీలశీబ్, మదర్ యూనిట్, బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ జీవనోపాధి కార్యక్రమాల ద్వారా 2022 మంది మహిళా సభ్యులకు రూ. 1. 59 కోట్ల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. అత్యవసర అవసరాల నిమిత్తం 105 స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి ద్వారా రూ. 2. 20 కోట్ల రుణాలను మంజూరు చేయగా, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 23 మహిళా సంఘాలకు మెప్మా బ్యాంక్ లింకేజీ కింద రూ. 2. 15 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మహిళల సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా కుటుంబాలు, గ్రామాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా సంఘాలు కేవలం పొదుపు కార్యక్రమాలకే పరిమితం కాకుండా పారిశ్రామిక, వ్యవసాయ అనుబంధ, సేవా రంగాల్లోనూ ముందుకు వచ్చి విజయవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# ములుగు క్యాంప్ ఆఫీస్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క**

**ములుగు జూన్02( మీడియా టుడే)**

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) గారు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ పాల్గొన్నారు. వీరితో పాటు కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సేద సారంగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు,



కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు యూత్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# కొత్త కోర్సులతో, అన్ని రంగాలలో రైజింగ్ శాతవాహన

**విశ్వవిద్యాలయ అభివృద్ధే మా ధ్యేయం- ఆచార్య ఉమేశ్**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 02 :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్ జాతీయ పతాకం ఎగరవేసి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో అన్ని రకాల మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని ఆధునిక పద్ధతులలో డిజిటల్, ఈ- క్లాస్ రూములతో విద్యాబోధన జరుగుతోందని, ఈ కొత్త విద్యా సంవత్సరంలో ఆర్ట్స్, సైన్స్, కామర్స్ కళాశాలలో రెండేసి నూతన కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామని దానిలో భాగంగా ఈ విద్యా సంవత్సరం మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సుకి దరఖాస్తు చేసామని మనకున్న సౌకర్యాలకు కోర్స్ నిర్వహించడానికి అనుమతులు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకు వెళ్లాలంటే అధ్యాపక అధ్యాపకేతర బృందం కలిసి సమిష్టిగా పనిచేస్తూ తెలంగాణలోని మెరుగైన విశ్వవిద్యాలయంగా నిలపడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఈ రాష్ట్ర అవతరణ వేడుకలలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. హరికాంత్, డీన్ సీడీసీ డా.జాఫర్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.రమాకాంత్, డా.పద్మావతి, డా.మనోహర్, డా.శ్రీశైలం, పరిపాలనాధికారులు డా. నజిముద్దీన్ మునవర్, డా.హుమెరా, వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం గారూ మీకు చేతగాదని ఒప్పుకోండి

**-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 :**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బి జె పి రాష్ట్ర కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహారాష్ట్ర సీఎం అపాయిట్ మెంట్ మేమిప్పిస్తాంగిల్లికజ్జాలు పెట్టుకుని రాజకీయ లబ్ది పొందాలనుకోవడం దుర్మార్గం.6 గ్యారంటీలు,వడ్ల కొనుగోలు అంశాలను పక్కదారి పట్టించేందుకు మహారాష్ట్ర సీఎంపై ఆరోపణలు,కాంగ్రెస్ పాలనను చూసి జనం అసహ్యించుకుంటున్నారురాష్ట్రంలో ట్రిపుల్ సీపాలన నడుస్తోంది కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కలెక్షన్,కమీషన్,రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా మారిందితెలంగాణ బాగుపడాలంటే కేంద్ర నిధులు అవసరం.బీజేపీకి అధికారమిస్తే కేంద్రం నుండి నిధులు తెస్తాంఅందరికీ ఇచ్చారు అధికారం బీజేపీకి ఇవ్వండి అవకాశం.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్:6 గ్యారంటీలు, వడ్ల కొనుగోలు అంశంపై ప్రజలను పక్కదారి పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విభేధాలు సృష్టించి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. అందులో భాగంగానే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయిట్ మెంట్ ఇవ్వడం లేదని, ఉప్పెన సృష్టిస్తామని చెబుతున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరించిందనే విషయాన్ని మర్చిపోయారా, అని ప్రశ్నించారు.సీఎం గారు మీకు అపాయిట్ మెంట్ తీసుకోవడం చేతగాకపోతే, ఆ విషయాన్ని ఒప్పుకోండి. అప్పుడు నేను, కిషన్ రెడ్డి ముందుకొస్తాం.అపాయిట్ మెంట్ ఇప్పించేందుకు ప్రయత్నిస్తాం అని చెప్పారు. పక్క రాష్ట్రాలతో మంచి సంబంధాలు పెట్టుకుంటూ ముందుకు పోవాలే తప్ప గిల్లికజ్జాలు పెట్టుకుంటూ రాజకీయ లబ్ది పొందాలనుకోవడం సరికాదని హితవు పలికారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారిందన్నారు. తెలంగాణ బాగుపడాలంటే కేంద్ర నిధులు అవసరమన్నారు. రాష్ట్రంలో ఈసారి బీజేపీకి అధికారమిస్తే.. పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాష్ట్రంలో ట్రిపుల్ సీ సినిమా కన్పిస్తోందని,కాంగ్రెస్ అంటేనే కరప్షన్, కలెక్షన్, కమీషన్ అని ఎద్దేవా చేశారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర నర్సయ్యగౌడ్, సీనియర్ నేతలు పొంగులేటి సుధాకర్ రెడ్డి,గౌతంరావు, అశోక్, ల్ మాజీ మంత్రులు పెద్దిరెడ్డి, రాములు తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవం ములుగు అటవీ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఘనంగా వేడుకలు



**ములుగు, జాకారం జూన్02(మీడియా టుడే)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (ట+ఖీణజ) ఆధ్వర్యంలో పర్యావరణ హిత కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జూన్ 1 నుండి జూన్ 12 వరకు జరిగే ఈ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, మంగళవారం ములుగు డివిజన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు ఇన్‌ఛార్జ్ డివిజనల్ మేనేజర్ శ్రీమతి వీ. శైలజ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు. విద్యార్థులకు పర్యావరణంపై అవగాహనఅనంతరం ములుగు డివిజన్ పరిధిలోని జాకారంలో గల 'ఫారెస్ట్ జెనెటిక్స్ రీసెర్చ్ సెంటర్' లో స్థానిక పాఠశాల విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం వల్ల కలిగే ప్రయోజనాలను, సమాజానికి వాటి అవసరాన్ని విద్యార్థులకు క్షుణ్ణంగా తెలియజేశారు.పాల్గొన్న ముఖ్య అధికారులు ఈ అటవీ సంరక్షణ మరియు అవగాహన కార్యక్రమంలో:శ్రీమతి వీ. శైలజ ఇన్‌ఛార్జ్ డివిజనల్ మేనేజర్, ములుగు శ్రీ బి. కరుణాకర్ రావు ప్లాంటేషన్ మేనేజర్, భూపాలపల్లి)శ్రీమతి ఫర్హానా తారా డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ శ్రీ డి. రాకేష్ డిప్యూటీ ప్లాంటేషన్ మేనేజర్ వీరితో పాటు తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జిల్లా నూతన డీఈఓ గా వసంతి బాధ్యతల స్వీకరణ

**కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన డీఈఓ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణి గా డి. వసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ) శంభు ప్రసాద్‌తో పాటు కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘన స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డీఈఓ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ ఆమె మాట్లాడుతూ జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల అభ్యసన నైపుణ్యాల మెరుగుదల, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా కృషి చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంచేందుకు చర్యలు చేపడతానన్నారు .జిల్లాలోని పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యలను గుర్తించి పరిష్కరించడంతో పాటు విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను విద్యారంగంలో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ, జూన్ 2 (మీడియా టుడే):** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పన్నెండు సంవత్సరాల సందర్భంగా జాతీయ జెండాను పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ ఆవిష్కరణ చేశారు. టీడీపి పార్టీ జెండాను ముక్కెర అంజిబాబు ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు నసీరోద్దీన్ బాబా, మచ్చా సైదులు, ఏచూరి అనంతరాములు, ఉప్పలపాటి గోపాలకృష్ణ, రావిరాల నాగేందర్, పచవల వెంకటేశ్వర్లు, పొట్ల శంకర్రావు, దాసోజు శ్రీకాంత చారి, గర్దాస్ ప్రభాకర్, పొనుగోటి వెంకటేశ్వరావు, రుక్మయ్య, లింగనాయక్ పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీ బాసరలో సీట్లు పొందిన దాట్ల హై స్కూల్ విద్యార్థులకు ఘన సన్మానం



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** పరిషత్ ఉన్నత పాఠశాల దాట్లలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ నీళ్లు, నిధులు ,నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం లో ఎందరో ప్రజలు పాల్గొని అమరులై తెలంగాణ సాధించడం జరిగింది. దీని ఫలితంగా మనం ఈ రోజు తెలంగాణ దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నామని వివరించారు. అనంతరం హెచ్ ఎం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల, ఉపసర్పంచ్ మిడుత పల్లి మధు,మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్, వార్డు సభ్యులతో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్ గా నిలిచి త్రిబుల్ ఐటీ బాసర సీట్లు పొందిన కొమ్ము పల్లవి 570మార్కులు, తూర్పాటి నవ్య 562 మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విజయ్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, ఉమా మహేశ్వరి , గ్రామ పెద్దలు, అంగన్వాడీ,గ్రామపంచాయితీ సిబ్బంది, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో మొదలైన మహిళా వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షలు-26

## వ్యాయామ విద్యతో మహిళలకు బంగారు భవిష్యత్తు- ఆచార్య ఉమేష్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 :** కరీంనగర్ లో శాతవాహన విశ్వవిద్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వ్యాయామ విద్య-2026 ప్రవేశ పరీక్షలను మూడవ రోజు విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మహిళలకు 100 మీటర్ల పరుగు పందెంతో పోటీలు ప్రారంభించి మాట్లాడుతూ మహిళలకు వ్యాయామ విద్య సువర్ణ అవకాశాలు కల్పిస్తుందని అనేక కళాశాలలో వ్యాయామ అధికారులుగా వారు సేవలందించవచ్చని మహిళల సీట్ల సంఖ్య పురుషులతో పోలిస్తే ఎక్కువని ఉపాధి అవకాశాలు కూడా చాలా మెరుగ్గా ఉన్నాయని మహిళా అభ్యర్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.సింథటిక్ ట్రాక్ నిర్మాణం పూర్తయినట్లయితే వచ్చే సంవత్సరం నుండి సాయంత్రం కూడా పరీక్షలు ఫ్లడ్ లైట్స్ వెలుగులో నిర్వహించుకోవడానికి వీలవుతుందని, అత్యాధునిక ట్రాక్ నిర్మాణం కొరకు కసరత్తులు ప్రారంభించామన్నారు. వ్యాయామ విద్య పరీక్షలలో ప్రతిభ చాటుతూ తెలంగాణ పిఈసెట్ 2026 కి అర్హత సాధించాలని కోరారు.వ్యాయామ విద్య ప్రవేశ పరీక్షల కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ మాట్లాడుతూ అభ్యర్థులకు అన్ని సౌకర్యాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని ఉదయం 6:30 వరకు పరీక్షలు ప్రారంభమౌతాయని, చివరిరోజు కావడంతో ఆలస్యం కాకుండా రావాలని తెలిపారు.మూడవ రోజు బ్యాచిలర్ వ్యాయామ విద్యలో 495 దరఖాస్తు చేసుకోగా అందులో 368 మంది ప్రవేశ పరీక్షలో పాల్గొనగా 127 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని అలాగే డిప్లమా వ్యాయామ విద్యలో 186 మంది దరఖాస్తు చేసుకోగా 124 మంది పరీక్షలకు హాజరవుగా 62 మంది గైర్హాజరయ్యారని శారీరిక సామర్థ్య పరీక్షల్లో భాగంగా మహిళా అభ్యర్థులు 100 మీటర్లు, 400 మీటర్ల పరుగు, షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ పోటీలు నిర్వహించామని శరీర నైపుణ్య పరీక్షలకు సంబంధించి ఫుట్ బాల్ , వాలీబాల్, ఖో ఖో,క్రికెట్ కబడ్డీ పరీక్షలు నిర్వహించి నైపుణ్య పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు.ఈ వ్యాయామ విద్య పరీక్ష మూడవ రోజు శాతవాహన స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ నజీముద్దీన్ మునవర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ డా. కృష్ణ కుమార్, డాక్టర్ దీప్లా, డాక్టర్ జగన్, డా. సునిల్ రావు,ఆచార్య సునీల్ కుమార్, శాతవాహన పీడీ విజయ్ కుమార్,వివిధ విశ్వవిద్యాలయ వ్యాయామ అధికారులు, వ్యాయామ శిక్షకులు పాల్గొని పరీక్షలను నిర్వహించారు.

# శ్రీ కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా ముగిశాయి

## దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీమతి శైలజ రామయ్యర్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్ 2** సోమవారం శ్రీ కాళేశ్వరంలో నిర్వహించిన సరస్వతి అంత్య పుష్కరాలు విజయవంతంగా పూర్తయ్యాయని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి శైలజ రామయ్యర్ తెలిపారు. సోమవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పుష్కరాల నిర్వహణలో విశేషంగా కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 12 రోజులుగా నిరంతరాయంగా కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరి సేవలు అమూల్యమని ప్రశంసించారు. చిన్నపాటి పిర్యాదు కూడా రాకుండా పుష్కరాలను సమర్థవంతంగా నిర్వహించడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని, వారి అంకితభావానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక శాఖ అని కాకుండా అన్ని శాఖలు, మీడియా పోలీస్, పరిశుభ్రత కార్మికులు, వ్యర్థాల నిర్వహణలో పాల్గొన్న సిబ్బంది అందరికీ ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. కింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ నిద్రాహారాలు మానుకుని నిరంతర పర్యవేక్షణతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె వివరించారు. వచ్చిన ప్రతి భక్తుడు సంతృప్తిగా అమ్మవారి, స్వామివారి దర్శనం చేసుకుని క్షేమంగా తిరిగి వెళ్లారని తెలిపారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో గోదావరి పుష్కరాలను కూడా మరింత వైభవంగా నిర్వహించాలని, ఈ అనుభవాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ విజయాన్ని ఆదర్శంగా తీసుకుని మరింత మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. సరస్వతి అంత్య పుష్కరాలు ముగింపు వేడుకలలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ బాబు , దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పెద్దపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ విజయ రమణారావు, మహబూబ్నగర్ శాసనసభ్యులు శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్, భూపాలపల్లి రామగుండం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, దేవాదాయ శాఖ ఆర్జేడి రామకృష్ణారావు,డిప్యూటీ కమిషనర్ సునీత, ఆలయ కమిటీ చైర్మన్ మోహన్ శర్మ, కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, దేవాలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, జూన్ 2 (మీడియా టుడే):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి స్థానిక అమరవీరుల స్థూపం వద్ద, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు అమూల్యమైనవని, వారి ఆశయ సాధన కోసమే మనమంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. కోట్లాది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో యువకుల బలిదానాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని గుర్తుచేశారు. అనంతరం ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి వివిధ వర్గాల ప్రముఖులతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ నందు దేశానికి దిక్సూచిగా నిలిచిన మహనీయులు మహాత్మా గాంధీ, డా.బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే నూతన విగ్రహాలను మాజీ శాసనసభ్యులు స్వర్గీయ రాగ్యా నాయక్ సతీమణి మాజీ ఎమ్మెల్సీ భారతి రాగ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, సామాజిక వేత్త డాక్టర్ రాజు చేతులమీదగా ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, దళిత, బహుజన సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల వారు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు, మహిళలు, సకల జనులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ 12 సంవత్సరాల సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం టీడీపీ కార్యాలయంలో టిడిపి జెండా మరియు జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులు ప్రొఫెసర్ జయశంకర్, చాకలి ఐలమ్మ, ల చిత్రపటాలకు నివాళులర్పించి ఘనంగా తెలంగాణ ఆవిర్భవ వేడుకలు నిర్వహించి, తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మాట్లాడుతూఅమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు.గ్రామాల అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని, దానికి ప్రభుత్వాలు, పాలకులు, నిబద్ధతతో వ్యవహరిం చాలని లేకుంటే తెలుగు దేశంపార్టీ ప్రజల పక్షాన నిలబడు తుందని హెచ్చరించారు, నాయకులు ఒక్కొక్కరుగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారుల త్యాగాలను స్మరించుకున్నారు,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కేతినేని హరీష్, కొండబాల కర్ణాకర్, వనమా వాసు, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, పారిస్ వెంకన్న, మీగడ రామారావు, వాసిరెడ్డి భాస్కరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, గుండెపిన్ని నాగేశ్వరరావు, బోయిన వెంకన్న, మహిళా నాయకురాళ్ళు మేకల సత్యవతి, తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కన్నీటి పృథ్వి, నల్లమల శ్రీనివాస్, బోడెపుడి రవి, చంద్ర రవి, అశ్విని కుమార్, రాయల కోటేశ్వరరావు, బిక్షపతి, నల్లమోతు సత్యనారాయణ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, చారి, నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ జిల్లా అభివృద్ధిలో అధికారులందరూ భాగస్వాములు కావాలి

## -జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపు



**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. దేశానికి ఆదర్శంగా నిలిచేలా సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే గ్రామీణ, పట్టణ అభివృద్ధి కార్యక్రమాలలో దేశ స్థాయిలో ఏ అవార్డు ప్రకటించిన సిద్దిపేట జిల్లా మొదటి స్థానంలో నిలుస్తుందని మును ముందు కూడా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గరిష్ట స్థాయిలో విజయవంతం అయ్యేలా అధికారులు అందరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ రాజ్ కుమార్, కలెక్టరేట్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం - అభివృద్ధి - సామాజిక న్యాయం

# లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.**

**-కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా**

**-ఖమ్మం జిల్లాలో 59,448 కొత్త రేషన్ కార్డులు -- 2,01,163 మందికి కొత్తగా ఉచిత రేషన్**

**మహిళలు ఉచిత బస్సు ప్రయాణంతో రూ.303.55 కోట్ల మేర ఆదా**

**-గృహజ్యోతి ద్వారా 2,50,204 కుటుంబాలకు ఉచిత విద్యుత్**

**-458 స్వశక్తి భవన నిర్మాణ పనులు, 200 పరిశ్రమలకు అనుమతులు -- మహిళలు, యువతకు ఆర్థిక బలోపేతం**

**-రూ.29 కోట్లతో రోప్‌వే, రూ.250 కోట్లతో అమృత్ పనులు -- ఖమ్మం రూపురేఖలు మార్చుతున్న అభివృద్ధి కార్యక్రమాలు**

**-రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో తెలంగాణ ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పెవిలియన్ గ్రౌండ్ వద్ద నున్న అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి నివాళులు అర్పించి, పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు విచ్చేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కమల్లు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున జీవిత బీమా రక్షణ కల్పించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని నూతనంగా అమలు చేస్తున్నామని తెలిపారు. కుటుంబ పోషకుడు మరణించిన సందర్భంలో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విద్యారంగంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 1,187 ప్రభుత్వ పాఠశాలల్లో 61,065 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు, 6,300 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం కూడా అందించనున్నట్లు పేర్కొన్నారు.అభయహస్తం కార్యక్రమం క్రింద ఖమ్మం జిల్లాలో 59 వేల 448 కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు 2,01,163 మంది కొత్త లబ్ధిదారులకు ఉచిత రేషన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 4,70,591 రేషన్ కార్డుల ద్వారా 13,30,285 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద 2,45,069 మంది లబ్ధిదారులకు 14,04,752 గ్యాస్ సిలిండర్లను రూ.41 కోట్ల సబ్సిడీతో రూ.500కే అందించామని, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా ఖమ్మం జిల్లా మహిళలు రూ.303.55 కోట్ల మేర ఆదా చేసుకున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు 16,243 ఇళ్లు మంజూరు కాగా, లబ్ధిదారుల ఖాతాల్లో ఇప్పటివరకు రూ.441 కోట్లు జమ చేశామని తెలిపారు. 8,291 గృహ ప్రవేశాలు పూర్తయ్యాయని, రెండవ విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 2 వేల ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,50,204 కుటుంబాలకు రూ.236.60 కోట్ల సబ్సిడీతో ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా 8 వేలకు పైగా స్వశక్తి భవనాలు నిర్మిస్తుండగా ఖమ్మం జిల్లాలో 458 వీఓ భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల స్థాపన వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీ రాయితీ విడుదల చేశామని తెలిపారు.025-26 ఆర్థిక సంవత్సరంలో రైతు భరోసా క్రింద 3,43,997 మంది రైతులకు రూ.270.93 కోట్ల నిధులు జమ చేశామని తెలిపారు. యాసంగి సీజన్‌లో 18,774 మంది రైతుల నుంచి 1,42,273 మెట్రిక్ టన్నుల ధాన్యం, 40,370 మంది రైతుల నుంచి 2,80,000 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం క్రింద గత రెండున్నర సంవత్సరాలలో 8,858 మంది లబ్ధిదారులకు రూ.88.68 కోట్ల ఆర్థిక సహాయం అందిం చామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో విద్యుత్, సాగునీరు, వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, మహిళా సాధికారత, ఉపాధి, క్రీడలు, పర్యాటకం రంగాల్లో వేల కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 16 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.20 కోట్లతో, 12 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.110 కోట్లతో ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం రూ.15.90 కోట్ల వ్యయంతో 36 ఇంటర్ లింకింగ్ లైన్ల నిర్మాణం చేపట్టామని, 31 కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్లకు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో భూగర్భ కేబులింగ్ పనులు చేపట్టి ఆధునిక విద్యుత్ మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు.గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా జిల్లాలోని 2,718 ప్రభుత్వ భవనాలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంగా బోనకల్ మండలం లోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువుమాదారం, రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. విద్యా రంగంలో జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఐదు ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 28 పీఎం శ్రీ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరమ్మతు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు.పాలేరు నియోజక ప్రాంతంలో జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం వైద్య కళాశాల శాశ్వత భవన నిర్మాణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన రైతులకు భూ పట్టాలు అందించామని తెలిపారు. ప్రస్తుతం 1,12,442 సాధా బైనామా దరఖాస్తులను వేగంగా పరిష్కరించి అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. గత ఏడాది కాలంలో సుమారు 8,500 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించినట్లు తెలిపారు.సాగునీటి రంగంలో సీతారామ ఎత్తిపోతల పథకం కింద రాజీవ్ లింక్ కెనాల్ పనులు పూర్తి చేసి వైరా రిజర్వాయర్‌కు అనుసంధానం చేసే చర్యలు చేపట్టామని తెలిపారు. సత్తుపల్లి ట్రంక్ పనుల్లో భాగంగా యాతాలకుంట టన్నెల్ పనులను పూర్తి చేశామని చెప్పారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 2,412 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.107 కోట్లతో మున్నేరు--పాలేరు లింక్ పనులు, రూ.525.36 కోట్లతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం కొనసాగుతోందన్నారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నాగార్జునసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు రూ.630 కోట్లతో జవహర్ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి 33 వేల ఎకరాలకు సాగునీరు అందేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ 2025-26 సంవత్సరంలో 9,913 ఎకరాలలో కొత్త సాగును ప్రోత్సహించి రైతులకు రూ.23.30 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ఖమ్మం మార్కెట్ యార్డును రూ.155 కోట్లతో మోడల్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తున్నామని, మద్దులపల్లి ప్రాంతంలో నూతన మార్కెట్ యార్డును పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.మిషన్ భగీరథతో పాటు 8,049 చేతి పంపులు, 1,342 పీడబ్ల్యూఎస్ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 268 మంచినీటి బావుల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగుతోందన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి నివారణకు రూ.21.30 కోట్లతో 108 పనులకు పరిపాలన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మిస్తున్న 50 పడకల క్రిటికల్ కేర్ భవనం తుదిదశకు చేరుకుందని చెప్పారు. సత్తుపల్లి, వైరా, ముదిగొండ, ఎర్రుపాలెం, తిరుమలాయపాలెం, కూసుమంచి ప్రాంతాల్లో వందల కోట్ల రూపాయలతో ఆరోగ్య మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు కేంద్ర ఆర్థిక సంఘానికి సంబంధించి 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు రూ.86.37 కోట్ల నిధులను గ్రామాలకు విడుదల చేసినట్లు తెలిపారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో 31 జాబ్ మేళాలు నిర్వహించి 336 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4న నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 654 మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని చెప్పారు. టీజీ ఐపాస్ ద్వారా రూ.436 కోట్ల పెట్టుబడులతో 200 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి 1,391 మందికి ఉపాధి కల్పించినట్లు వెల్లడించారు.ల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో 21 బ్యాచ్‌ల ద్వారా 1,605 మంది యువతీ యువకులకు బ్యూటీషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర కోర్సుల్లో నైపుణ్య శిక్షణ అందించగా పలువురు ఉపాధి పొందినట్లు తెలిపారు. 2025-26 సంవత్సరంలో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24 పతకాలు, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించారని చెప్పారు. 44 వేసవి క్రీడా శిక్షణా శిబిరాల ద్వారా 1,416 మంది క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సీఎం కప్-2026 పోటీల్లో జిల్లా నుంచి 510 మంది పాల్గొని 72 పతకాలు సాధించారని పేర్కొన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని వెల్లడించారు.పర్యాటక రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఖమ్మం ఖిల్లా వద్ద రూ.29 కోట్ల వ్యయంతో రోప్‌వే నిర్మాణ పనులు చేపట్టి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలేరు సరస్సు అభివృద్ధికి రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం అభివృద్ధికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువులో పర్యాటక సౌకర్యాల కల్పనకు రూ.6 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.ఖమ్మం నగరంలో ప్రజలు సాఫీగా ప్రయాణం కొనసాగించేందుకు ఆరు ప్రధాన రహదారుల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద రూ.250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్‌టీపీ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మధిరలో వైరా నదికి సమాంతరంగా రూ.65 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని, సత్తుపల్లిలో రూ.15 కోట్లతో 34 అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 427 కిలోమీటర్ల రహదారులను రూ.1,230 కోట్ల అంచనాతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మున్నేరు నదిపై రూ.180 కోట్లతో తీగల వంతెన నిర్మాణం కొనసాగుతోందన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రూ.2,927.69 కోట్లతో 133 అభివృద్ధి పనులు మంజూరు చేయగా 23 పనులు పూర్తి చేసి మిగిలిన పనులు వివిధ దశలలో ఉన్నాయని పేర్కొన్నారు.గత రెండు సంవత్సరాలలో ఉపాధి హామీ పథకం క్రింద మొత్తం 4,078 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను రూ.173.73 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా 3,075 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, వీఓ భవనాలు, పీఎంజీఎస్‌వై రహదారులు, వంతెనలు, సీఆర్‌ఆర్ గ్రాంట్ల క్రింద చేపట్టిన పనులు గ్రామీణ మౌళిక సదుపాయాల అభివృద్ధికి దోహద పడుతున్నాయని పేర్కొన్నారు .అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను, అమరవీరుల కుటుంబ సభ్యులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకు న్నాయి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పందిళ్లపల్లి, ఖమ్మం త్రివేణి పాఠశాల విద్యార్థినుల నృత్య ప్రదర్శన, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థుల బృంద ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ), పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ), రవాణా శాఖ రోడ్డు భద్రత అంశాలపై ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను శకటాల ద్వారా సమర్థవంతంగా ప్రదర్శించిన అధికారులను అభినందించారు. శకటాల ప్రదర్శన అనంతరం రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన 10 మంది అర్హులైన లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మంజూరు ఉత్తర్వులను అందజేశారు.తదుపరి వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,అమరవీరుల కుటుంబ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**



**నిజామాబాదు జూన్2 (మీడియా టుడే ప్రతినిధి):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగ రావు, డీఎఫ్ఓ సిద్ధార్థ్, అదనపు డీసీపీ శుభం నగ్రాలే, డీఆర్ఓ గీత, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. గృహ నిర్మాణం, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, వైద్యారోగ్య శాఖల శకటాలు పోటాపోటీగా ప్రదర్శనలో పాల్గొన్నాయి. వ్యవసాయ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథితో కలిసి కలెక్టర్ ఇతర అధికారులు స్టాళ్లను సందర్శించారు. చిన్నారులు చూడచక్కని అభినయంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆహుతులను అలరింపజేశాయి. సిద్దార్థ కళాక్షేత్ర బాలికలు బతుకమ్మ గేయంపై నృత్యం ప్రదర్శించగా, బాలభవన్ చిన్నారులు పచ్చదనం ప్రాముఖ్యతను చాటుతూ పచ్చని చెట్టునురా నేను అనే గేయంపై ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా బాలభవన్ బాలబాలికలు కర్రసాము ప్రదర్శన ద్వారా ఆత్మరక్షణ విద్యను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు చిన్నారుల ప్రతిభను అభినందిస్తూ, వారికి జ్ఞాపికలు బహూకరించారు. ఉత్తమ శకటాలుగా ఎంపికైన గృహ నిర్మాణ, ఆర్.టీ.సీ సంస్థలకు బహుమతులు దక్కాయి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ అమరవీరులకు శ్రద్వాంజలి ఘటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ స్ఫూర్తితో అభివృద్ధి పథంలో అశ్వారావుపేట - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.**

**అమరవీరులకు నివాళులు -- రక్తదానం చేసిన జారే అభిమానులు.**

**అశ్వారావుపేట ప్రతినిది మధు,జూన్ 02 (మీడియా టుడే):**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందన్నారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్ రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు.అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు.మున్సిపాలిటీలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మూడు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో విద్యుత్ అంతరాయాలు తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని చెప్పారు.అనంతరం ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం మహాదానమని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.తదుపరి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న 100 పడకల నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. వార్డులు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీసి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఆసుపత్రి ప్రారంభం అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జూపల్లి శశికళ, వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

మిర్యాలగూడ, జూన్ 2 (మీడియా టుడే):



12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి జాతీయ జెండా, పార్టీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ ని, ఆయన నిరంతర పోరాట ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ కల సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల సేవలను, త్యాగాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువరని అన్నారు. అనంతరం పట్టణ నడిబొడ్డున ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి, హౌసింగ్ బోర్డు లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అల్లుబల్లి అమరేందర్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.మగ్దుం పాషా, ఎండి.మోశిన్ అలీ, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదులు యాదవ్, ఎండి.సహనాజ్ బేగం, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి.మాజీద్, ఎండి.షోయబ్, పెంద్యాల పద్మ, కోదాటి రమా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తూ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

# సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## -పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**చిగురుమామిడి మండల రిపోర్టర్ :**
**మీడియా టుడే , జూన్ 02 :**




తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు విచ్చేసిన అమరవీరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు, ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, పుర ప్రముఖు లకు, అధికారులకు, అనధికారులకు, మీడియా ప్రతినిధులకు,కార్మిక, కర్షక, విద్యార్థిని,విద్యార్థులకు నా హృదయపూర్వక తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ అనేది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు,అది కోట్ల మంది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక.త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ అభివృద్ధి మరియు సంక్షేమానికి చిరునామాగా నిలిచింది.దాశరథి కృష్ణమాచార్యులు చెప్పినట్లుగా నా తెలంగాణ కోటి రత్నాల వీణ ఆ వీణ అభివృద్ధి రాగాలు పలుకుతోంది.కాళోజీ నారాయణరావు కలలు కన్న ప్రజల తెలంగాణను ప్రజా పాలన ప్రభుత్వంలో మరింత ప్రగతితో ముందుకు తీసుకెళ్తున్నాం.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేసి,వారు సద్వినియోగం చేసుకునేలా గ్రామ స్థాయి వరకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరుతో 6 మార్చి నుండి 12 జూన్ వరకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలు,చేపట్టిన చర్యలు మరియు సాధించిన ప్రగతిని మీ ముందుంచుతున్నాను.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

## -టీజీవోస్ ఖమ్మం.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు, మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో గెజిటెడ్ భవన్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యక్షులు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అమరవీరులు చేసిన త్యాగాలను స్మరిస్తూ వారికి ఉద్యమ అభినందనలు తెలియజేశారు, ఉద్యమకారుల అంకితభావం ప్రశంసించారు. వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందని వివరించారు. కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రభుత్వ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు ప్రజా సంక్షేమం, పరిపాలనా సామర్థ్య పెంపు మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ రాష్ట్ర పురోగతికి తోడ్పడుతున్నారు వివరించారు. రాష్ట్ర సాధనలో ఉద్యోగులు సబండవర్ణాలు ఏకతాటికి పై వచ్చి తెలంగాణ సాధనలో ముందుండి పోరాడారని గుర్తు చేశారు, ఖమ్మం జిల్లాలోని ఉద్యోగ సంఘాలు రాష్ట్ర సాధనలో ముందుండి పోరాడాలని గుర్తు చేశారు, తొలి దశ మరియు మలిదశ ఉద్యమానికి ఖమ్మం జిల్లా నుండి ఉద్యమాలు జరగటం ఇక్కడి ప్రజల చైతన్యానికి నిదర్శనమని వివరించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమరులైన అమరవీరులకు ఉద్యమ అభినందనలు తెలియజేశారు. ఉస్మానియా విద్యార్థిలు తెలంగాణ ఉద్యమంలో చేసిన కృషిని ప్రశంసించారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రగతి, శాంతి, సౌభాగ్యాలు మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కోశాధికారి సూరంపల్లి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ హరీష్, కిషోర్ బాబు, డాక్టర్ బి. శ్రీనివాస్, కిరణ్ కుమార్, కార్తీక్, సూజిత్ రెడ్డి, సరిత, జి వి ఎస్, తదితర గెజిటెడ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనే బీఎస్పీ లక్ష్యం: ఇబ్రహీం శేఖర్

**- గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు, బహుజనుల రాజ్యాధికారమే**

**అమరవీరులకు నిజమైన నివాళి**



**హైదరాబాద్, జూన్ 2 (మీడియా టుడే ప్రతినిధి):**

తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల ఏర్పడలేదని, వేలాది మంది విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు, ప్రజలు చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ బీఎస్పీ తరఫున శిరసు వంచి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీఎస్పీ అధినేత్రి మాయావతి నాయకత్వంలో పార్టీకి చెందిన 39 మంది పార్లమెంట్ సభ్యులు తెలంగాణ బిల్లుకు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఎస్పీ పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా తెలంగాణ ఉద్యమం ఆకాంక్షించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బహుజనుల అభివృద్ధి పూర్తిస్థాయిలో సాధ్యం కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాలు మారినా బహుజనుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు .అమరవీరులు కొందరి కుటుంబాల పాలన కోసం కాకుండా బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడారని, వారి ఆశయాలను సాకారం చేసి సామాజిక న్యాయ తెలంగాణను నిర్మించగల శక్తి బహుజన్ సమాజ్ పార్టీకే ఉందని ఇబ్రహీం శేఖర్ అన్నారు. బహుజనులకు రాజకీయ అధికారం అందించడమే అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కృష్ణ, బానోత్ రవీందర్ నాయక్, ముల్లంగిరి శ్రీహరి చారి, కసుకుర్తి శ్రీహరి, మల్లెపోగు విజయ్ రాజు, మింద్రాల నార్సింగరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో గ్రామీణ వైద్యులదే కీలకపాత్ర

**-గ్రామీణ వైద్యులకు గుర్తింపు ఇచ్చి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలి**

**-తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో జిల్లా అధ్యక్షులు పిట్టల**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

మలి దశ తెలంగాణ ఉద్యమ సాధనలో రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులు ఉద్యమంలో పాల్గొని కీలక పాత్ర పోషించారని అలాంటి ఉద్యమంలో పాల్గొన్న గ్రామీణ వైద్యులను వెంటనే ప్రభుత్వం గుర్తించి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఖమ్మం పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దినోత్సవ వేడుకలను జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పిట్టల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాకముందు మేనిఫెస్టోలో 428,29 జీవోలను అమలు చేయాలనికాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆ హామీని వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని సూచించారు.మారుమూల పల్లెలలో సైతం గ్రామీణ వైద్యులు రాత్రనక పగలనక ప్రాథమిక వైద్య సేవలు అందిస్తుండగా ఐఎంసి డాక్టర్ల బృందాలు దాడులు చేసి కేసులు నమోదు చేసి ఆర్ఎంపీలను భయభ్రాంతులకు గురి చేయటం సరికాదన్నారు. ఆర్ఎంపీలు చేస్తున్న ప్రాథమిక వైద్యాన్ని సైతం వెంటనే నిలిపివేయాలని ఐఎంసి డాక్టర్ల బృందాలు చేస్తున్న దాడులను ఆపి ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు భరోసా కల్పించాలన్నారు. గ్రామీణ వైద్యులకు గుర్తింపుని ఇచ్చే విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ చూపి పూర్తిస్థాయి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేయాలన్నారు. ప్రభుత్వం అందించే అన్ని వైద్య సేవలలో గ్రామీణ వైద్యుల భాగస్వామ్యం ఉందన్నారు.తెలంగాణలో మారుమూల పల్లెల్లో సైతం అందరికీ ఆరోగ్యం అందాలంటే ఆర్ ఎం పి వైద్యులను భాగస్వాములు చేస్తే నూరుశాతం అందరికీ వైద్య సేవలు అందుతాయి అన్నారు.ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,నెమలికొండ మణికుమాం ,దాసరి శ్రీనివాసరావు, పిడియాల భాస్కర్,సున్నం రామారావు, పమ్మి నరసింహారావు,వి ఉపేందర్,జట్టి మురళి,బ్రహ్మం,ఆకోజు శ్రీనివాసా చారి,పొన్నబోయిన సురేందర్,శ్రీదేవి,మధు ప్రియ,జయమ్మ,వీరయ్య చౌదరి,శివాజీ,నాగేశ్వరావు,వీ రస్వామి ప్రముఖ న్యాయవాది సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి మొక్కు తీర్చుకున్న ప్రవీణ్ గీత దంపతులు

## -తులం బంగారం సమర్పించిన దంపతులు







**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూన్ 2 :**

ఆర్మూర్ పట్టణంలో పెద్దమ్మతల్లి భక్తుడైన ఖోడే ప్రవీణ్ గీత దంపతులు మంగళవారం ఆర్మూర్ పట్టణ శివారులోని పెద్దమ్మ తల్లి ఆలయంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రవీణ్ గీతా దంపతులు పెద్దమ్మ తల్లి అన్ని విధాలుగా తమ కుటుంబాన్ని ఆదుకుంటుందని, తల్లిని నమ్ముకున్నప్పటి నుండి తమకు అంతా మంచి జరుగుతుందని, తల్లి దయతో పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉంటున్నామనే నమ్మకంతో మాపై తల్లి దయ, కరుణ, కటాక్షాలు ఉండాలని కోరుకుంటూ లాభాపేక్ష లేకుండా కేవలం సంతోషంతో ఐదు గ్రాముల రెండు పుస్తెలు, మరో ఐదు గ్రాముల ముక్కుపుడక, వెండి మట్టెలు అలంకరించి మొక్కు తీర్చుకున్నట్లు దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి కానుక సమర్పించిన ప్రవీణ్ గీత దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ గాజం మచ్చేందర్, వైస్ చైర్మన్ వేముల భోజన్న, కల్చరల్ సెక్రటరీ బోండ్ల గోపి, మందుల బాలానంద్, సైదు రమేష్, ముదిరాజ్ కుల సదర్లు బోండ్ల పెద్దలు, జంగిడి పెద్ద భోజన్న లు శాలువాతో ఘనంగా సన్మానించారు.నూతన మందిర నిర్మాణానికి విరాళాలు ఇవ్వండిరెండు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయానికి దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆలయ కమిటీ ముదిరాజ్ కుల పెద్దలు కోరుతున్నారు. విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ పెద్దలకు సంప్రదించాలని కోరారు.

## సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ -సీపీ రష్మీ పెరుమాళ్



చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి సిపి రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ.ఎంతోమంది త్యాగాలు,సుదీర్ఘ పోరాటం తర్వాతే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం జరిగిన శాంతియుత ఉద్యమంలో శాంతిభద్రతలను కాపాడుతూ కీలక పాత్ర పోషించిన పోలీసు వ్యవస్థ సేవలు ఎప్పటికీ మరువలేనని, పోలీస్ శాఖ అనేది అత్యంత క్రమశిక్షణతో కూడిన బలగమని,ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది ఆ క్రమశిక్షణను నిరంతరం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు .మనం ధరించే యూనిఫాం,సమాజం మనపై ఉంచిన బాధ్యతకు మరియు నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖాకీ యూనిఫాం యొక్క గౌరవాన్ని, ప్రతిష్టను కాపాడేలా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో విధి నిర్వహణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎఆర్ సుభాష్ చంద్రబాబు, ఇన్‌స్పెక్టర్లు మరియు కమిషనరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగల ఫలితంగా సాధించుకున్నదే.. తెలంగాణ రాష్ట్రం

**సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్**



సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో/జూన్ 2. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉదయం 07:20 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకతూ 13 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాధ్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎందరో అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా, తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పొక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది. అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ చైతన్య రెడ్డి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్.ఐ.లు సురేష్, డానియెల్, శ్రీనివాస్ రావ్, డి.పి.ఓ సూపర్డెంట్ మోహనప్ప, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేన్నారిగూడెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి భూదానం చేసిన కమతం రంగయ్య



చిలుకూరు :- జూన్ 2(మీడియా టుడే ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చిలుకూరు మండలంలోని చెన్నారి గూడెం గ్రామంలో ప్రతి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుంది ఇట్టి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కమతం రంగయ్య తన సొంత భూమిని హాస్పటల్ నిర్మాణానికి దానంగా ఇచ్చినాడు అతని మానవత్వానికి మరియు సేవా దృక్పథానికి ఆ గ్రామ ప్రజలు ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్లు, ఏఎన్ఎం, జిఎన్ఎమ్ లు,ఆశ వర్కర్లు, పోలీస్ డిపార్ట్మెంట్ వారు, ఆ గ్రామ రాజకీయ నాయకులు యువకులు కమతం రంగయ్యని గౌరవంగా సత్కరించారు ఇలాగే గ్రామంలో ఉన్న ప్రతి పెద్దలు యువకులు , విద్యావంతులు వ్యాపారవేత్తలు వారి వంతు సహాయంగా గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ పనుల కోసం సహకరిస్తే ఊరు అభివృద్ధిలో ఎంతో ముందుకి వెళుతుందని చర్చించుకున్నారు ఇట్టి కార్యక్రమాన్ని చిలుకూరు మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పింగ్రాతి హనుమంతరావు మరియు తన స్నేహితుల బృందం,రాజకీయ నాయకులు,యువకులు అందరు కలిసి పాల్గొన్నారు

## ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో జిల్లా పోలీసు శాఖకు ఇంటర్‌సెప్టర్ వాహనం

**వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహ గచేతుల మీదుగా ఘనంగా ప్రారంభం.**

**ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందించడానికి 24ఐ7 అందుబాటులో ఉంటుంది.**

**ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యం కలిగి ఉంది : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**




సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో పోలీసు ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి. దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వాహనం పనితీరును వివరించగా, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్‌ను వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఆధ్వర్యంలో గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మాత్యులు సి.దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా పోలీసు ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ వాహనం రాత్రి గస్తీ నిర్వహించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుమానాస్పద పరిస్థితులను వీడియో రికార్డు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. హైవేలపై వాహనాల వేగాన్ని గుర్తించి, ఫోటోలు క్యాప్చర్ చేస్తుందని తద్వారా పరిమితికి మించిన వేగంతో వెళుతున్న వాహనాలకు ఫైన్ విధించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించేందుకు 24ఐ7 అందుబాటులో ఉంటుందని, ఈ వాహనంలో ఆయుధ సిబ్బందితో పాటు ట్రాఫిక్ సిబ్బంది కూడా విధులు నిర్వహిస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తక్షణ స్పందన అందించే విధంగా ఉంటుందని ఎస్పీ వివరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.ఎస్.సి (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ద్వారా జిల్లాకు విశేష ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ సంవత్సరం ఫిబ్రవరిలో "షీ-షట్లర్" పేరుతో ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు శాఖ, ఎస్.ఎస్.ఎస్.సి ఆధ్వర్యంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్.ఎస్.ఎస్.సి మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జిఓస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని టి ఎన్ జి ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రజలకు, ఉద్యోగ సోదర సోదరీమణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు మరియు ప్రతి తెలంగాణ బిడ్డ కృషి వల్లే ప్రత్యేక రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ సందర్భంగా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. కాకతీయుల వైభవం, బతుకమ్మ, బోనాలు, సమ్మక్క-సారలమ్మల ఆత్మగౌరవ స్ఫూర్తి, తెలంగాణ భాషా మాధుర్యం రాష్ట్ర ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, మాట్లాడుతూ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ మరింత పురోగతి సాధించాలని, గత 12 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో పురోగతిని సాధించిందని, భవిష్యత్తులో ఉద్యోగుల సహకారంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జడ్.ఎస్. జయపాల్, టీఎన్జీవోస్ కోశాధికారి వల్లపు వెంకన్న, అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గా ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ ఫోరమ్స్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగ నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరవీరులకు, ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం లక్ష్యంగా ప్రభుత్వ పాలన**

**మంత్రి దామోదర రాజనర్సింహ - హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**అమరవీరుల కుటుంబాలకు ఘన సన్మానం**

**స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల రుణాల పంపిణీ**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో/జూన్ 2. తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతిని వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి దామోదర రాజనర్సింహ, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి లు ఘనంగా సన్మానించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు మంత్రి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి, ఆయా శాఖల కార్యక్రమాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం నలుగురు దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. 768 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.69.19 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అలాగే ట్రాన్స్‌జెండర్‌లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. పీఎం శ్రీ పాఠశాలల్లో నిర్వహించిన వేసవి శిబిరాలలో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారు

**జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా**

**టీజిఐఐసి చైర్ పర్సన్, సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో /జూన్ 2. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్, డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ శ్రేణులు, నాయకులతో కలిసి ఆమె సంబరాల్లో పాల్గొన్నారుజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో నిర్మలా జగ్గారెడ్డి పార్టీ ముఖ్య నేతలతో కలిసి జెండాను ఎగురవేశారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల దశాబ్దాల కల అయిన ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీనే సాకారం చేసిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జార్జ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, కౌన్సిలర్ లు రమేష్, వంశీ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కష్టమైన విధుల్లో మెరిసిన జానయ్యకు “కఠిన సేవా పతకం”

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం జిల్లా పోలీసు అధికారికి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రతిష్ఠాత్మక పతకాలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం చిన్నతండ గ్రామానికి చెందిన బానోత్ జానయ్య, పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు “కఠిన సేవా పతకం” ప్రకటించడం జిల్లాకు గర్వకారణమైంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో విధులు నిర్వహించడం, ఉగ్రవాదం మరియు నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో సేవలందించడం, ఏజెన్సీ ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వర్తించడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పురస్కారానికి ఆయనను ఎంపిక చేసింది.రెండువేల పద్నాలుగు బ్యాచ్‌కు చెందిన బానోత్ జానయ్య తన సేవా ప్రస్థానాన్ని ఉగ్రవాద వ్యతిరేక ప్రత్యేక దళంలో ప్రారంభించారు. అక్కడ సుమారు ఐదేళ్ల పాటు సమర్థవంతంగా పనిచేశారు. అనంతరం నక్సలిజం వ్యతిరేక ప్రత్యేక దళంలో సేవలందిస్తూ ప్రమాదకర ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ప్రజల భద్రత కోసం కృషి చేశారు.విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావం ప్రదర్శిస్తూ శాంతి భద్రతల పరిరక్షణలో విశేష పాత్ర పోషించిన జానయ్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించింది. క్లిష్ట ప్రాంతాల్లో ఆయన చూపిన సమర్థత, బాధ్యతాయుతమైన పనితీరు కారణంగానే ఈ ప్రతిష్ఠాత్మక “కఠిన సేవా పతకం” వరించింది.జానయ్యకు ఈ గౌరవం దక్కడం పట్ల చిన్నతండ గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర పోలీసు అధికారులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మధిర మున్సిపాలిటీలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత**

**మీడియా టుడే మధిర:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత మంగళవారం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి మధిర పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రం కోసం పోరాడుతూ అమరులైన మహనీయులందరికీ ఘనమైన నివాళులని రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరులను మరవబోవమని వారి ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోన దని కుమార్, మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిడిక్ట్ ఇస్రాయిల్ పాల్, వార్డ్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిపిఐ పార్టీ నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు,పుర ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సరస్వతి అంత్య పుష్కరాల ముగింపు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకున్నాం

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూన్2** సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా ముగింపుకు ముఖ్య అతిథిలుగా పాల్గొన్న రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూగత ఆది పుష్కరాలు,ఇప్పటి అంత్య పుష్కరాలు విజయవంతంగా నిర్వహించుకున్నామని ఆయన తెలిపారు.అధికార యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందని,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక జిఓద్వారా 200 కోట్లు మంజూరు చేశారని తెలిపారు.ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు నమ్మికతో ఈ కాళేశ్వరం దర్శనానికి వస్తుంటారని,సరస్వతి పుష్కరాలు మొట్టమొదటి సారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.గత ఏ ప్రభుత్వంలో జరగని విధంగాఈ పుష్కరాలు నిర్వహించామని హర్షం వ్యక్తం చేశారు.అందరికి మంచి జరగాలని కాశీ పండితులచేహారతినిర్వహించామని అలాగే సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.లిమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్” మాట్లాడుతూకాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో చివరి రోజు అంగరంగవైభవంగాకార్యక్రమాలు జరిగాయని భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చొరవకుధన్యవాదాలు.పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ క్షేత్రం ఇంకా అభివృద్ధి చెందాలని కోరుతున్నానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.పెద్దపల్లి ఎమ్మెల్యే విప్ విజయ రమణ రావు” మాట్లాడుతూ గత ఆది పుష్కరాలు, ఇప్పటి అంత్య పుష్కరాలు విజయవంతంగా నిర్వహించుకున్నాం అని అన్నారు.అధికార యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేసింది తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు చొరవతో200 కోట్లు మంజూరు చేసి అభివృద్ధిచేశారు.ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ కాళేశ్వరం దర్శనానికి వస్తుంటారు.సరస్వతి పుష్కరాలు మొట్టమొదటి సారి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి భక్తులకు అని ఏర్పాట్లు చేసిందని తెలిపారు.లిప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి”మాట్లాడుతూగతంలో కాళేశ్వరానికి ఇప్పటి కాళేశ్వరానికి చాలా తేడా ఉందని తెలిపారు.ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా,సామాజిక మాధ్యమాల్లోచూసినా కాలేశ్వరం గురించి విస్తృతంగా వస్తుందని తెలిపారు.కాళేశ్వరం త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేయడం నా అదృష్టమని, ఇక్కడి స్మృతులను నేను ఎప్పటికీ మర్చిపోనని ప్రభుత్వం తరుపున ఏర్పాట్లు చాలా బాగున్నాయని తెలిపారు.భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు” మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి భారత దేశంలో చరిత్రాత్మక కాళేశ్వర ఆలయానికి 200 కోట్లు నిధులు మంజూరు చేయడం, గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు ఇవ్వడం ముఖ్య మంత్రి ముందు చూపుకు నిదర్శనమని తెలిపారు.పుష్కరాల విజయవంతానికి కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.లిరామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్” మాట్లాడుతూకాళేశ్వర ముక్తేశ్వర ఆలయం యమ ధర్మరాజు తపస్సు చేశారని శ్రీరాముడు నడయాడిన ప్రాంతం అని అంత గొప్పచరిత్ర ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాంతం ప్రపంచానికి తెలిసే విధంగా అద్భుతమైన ఏర్పాట్లు,సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లను చూసి భక్తులు అభినందనలు తెలుపుతున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాంతం గురించి నేడు ప్రపంచానికి తెలిసిందన మీడియా విస్తృత ప్రచారంతో విదేశీయులు కూడా వచ్చి ఇక్కడ పుష్కర స్నానం ఆచరించారని తెలిపారు.200 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ మే 21 నుండి ఈరోజు వరకు 12 రోజులు పుష్కరాలు వైభవంగా నిర్వహించామన్నారు.కాళేశ్వరం త్రివేణి సంగమం లో సరస్వతి నది అంతర్వాహిని గా ప్రవహిస్తుందని తెలిపారు. సరస్వతి పుష్కరాలుకు ప్రభుత్వం 60 కోట్లు మంజూరు చేసిందన్నారు. సంవత్సర కాలంలోఘాట్స్నిర్మాణం,మరుగుదొడ్లు, మంచి నీటి సరఫరా మ్యూజియంనిర్మాణంలాంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టామని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 200 కోట్ల రూపాయలు మంజూరు చేసి కాళేశ్వరం మాస్టర్ ప్లాన్ కు శంకుస్థాపన చేశారని తెలిపారు.గోదావరి పుష్కరాలకు బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక జిల్లాల దేవాలయాల అభివృద్ధికి గోదావరి పుష్కరాలకు 1000 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.భక్తులు ఇలాంటి పుణ్య కార్యక్రమాలలో పాల్గొనడం ఎంతో గొప్ప అదృష్టమనిఆధ్యాత్మిక కార్యక్రమాలు ద్వారా కాళేశ్వరం గొప్పవైభవాన్నిస ంతరించుకుందని తెలిపారు.ఈ పుష్కరాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేసిన ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అధికారులకు , పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. లిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ” మాట్లాడుతూ12 అంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకి గర్వకారణం అది పుష్కరాలు, అలాగే అంత్య పుష్కరాలకు ఏర్పాట్లను పకడ్బందీ చేశాం. అన్ని శాఖల సమన్వయంతో పుష్కరాలు నిర్వహించాం.గత పుష్కరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సరస్వతి అంత్య పుష్కరాలు కు ఏర్పాట్లు చేశాం.12 రోజుల పుష్కరాలు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేశాం.గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లను సైతం ఆహ్వానించి వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి పుష్కరాలకు ఒక తొలి మెట్టుగా ఈ పుష్కరాలు నిర్వహించామని తెలిపారు.అనంతరం కాళేశ్వర వైభవం పుస్తకాన్ని మంత్రులు ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కార్యక్రమాలు

**తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి.**

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు.**

**ఆకట్టుకున్న చిన్నారుల నృత్య కార్యక్రమాలు. - వివిధ శాఖల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు**

**జిల్లాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.**


**జోగులాంబ గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి. ( జూన్ 2)** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ముందుకెళ్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి న్యూ ఢిల్లీ ఁ ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర అతిథులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పూజా కార్యక్రమం అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాంస్కృతిక సారథి కళాకారులచే తెలంగాణ గీత ఆలాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వారి త్యాగాల పునాదులపైనే నేటి తెలంగాణ అభివృద్ధి సాధిస్తోందని పేర్కొంటూ, అమరుల కుటుంబాలు, ఉద్యమకారులకు ప్రణామాలు తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047 విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర విధానాల రూపకల్పన, ప్రపంచస్థాయి మౌలిక వసతులు, పారదర్శక సుపరిపాలన అనే నాలుగు కీలక అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక విధానాలను రూపొందించగా, ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వివిధ థీమ్స్‌పై జిల్లావ్యాప్తంగా విస్తృత కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలకు చేరవేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తూ జిల్లాలో ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా 3 కోట్ల 2 లక్షల 75 వేల మంది మహిళలకు ఇప్పటివరకు సుమారు రూ.117 కోట్ల 45 లక్షల 7 వేల విలువైన ప్రయోజనం కల్పించగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 16 వేల 391 మందికి రూ.46 కోట్ల 32 లక్షల వ్యయంతో వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 58 వేల 113 మంది రైతులకు రూ.513 కోట్ల 99 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.12 వేల చొప్పున రైతు భరోసా కింద 1 లక్ష 74 వేల 350 మంది రైతులకు రూ.157 కోట్ల 17 లక్షల సాయం అందించామని తెలిపారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తూ,76 కొనుగోలు కేంద్రాల ద్వారా 48 వేల 15 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 6 వేల 215 మంది రైతులకు రూ.105 కోట్ల 15 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. సన్నరకం వరికి బోనస్‌గా 14,200 మంది రైతులకు రూ.48 కోట్ల 58 లక్షల 26 వేలు అందించినట్లు తెలిపారు. ఏప్రిల్--జూన్ 2026 కాలానికి జిల్లాలోని 1 లక్ష 89 వేల 210 రేషన్ కార్డుల పరిధిలో 6 లక్షల 72 వేల 70 మందికి 12,645 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యాన్ని ముందస్తుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి నియోజ కవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతూ, మొత్తం 4 లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణ లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. జిల్లాకు 6,899 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా,649 ఇళ్లు పూర్తై 388 కుటుంబాలు గృహప్రవేశం చేశాయని, మరో 4,889 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. రూ.500 గ్యాస్ పథకం ద్వారా 95 వేల 736 మందికి రూ.13 కోట్ల 84 లక్షల 64 వేల సబ్సిడీ అందించగా, గృహజ్యోతి కింద 87,845 కుటుంబాలకు చెందిన 9 లక్షల 96 వేల 717 జీరో బిల్లులపై రూ.25 కోట్ల 93 లక్షల 67 వేల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. చేయూత పెన్షన్ పథకం ద్వారా 67,218 మందికి ప్రతి నెల రూ.16 కోట్ల 55 లక్షల పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లాలోని 8,231 స్వయం సహాయక, వృద్ధుల, దివ్యాంగుల, స్నేహ సంఘాల్లో 87 వేల 22 మంది మహిళలు సభ్యులుగా ఉండగా, 2026-27 ఆర్థిక సంవత్సరంలో 2,283 సంఘాలకు రూ.17 కోట్ల బ్యాంకు రుణాలు,1,095 మంది సభ్యులకు స్త్రీనిధి ద్వారా రూ.52 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జనవరి 2025 నుంచి మే 2026 వరకు 62 ప్రభుత్వ పాఠశాలల్లో 3 వేల 350 మంది విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అందించగా, 18 జాబ్ మేళాల ద్వారా 119 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తూ అర్జీలపై సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం బాలభవన్, దివ్య, రెబల్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో అలరించారు, వారి ప్రతిభను గుర్తిస్తూ ముఖ్య అతిథులు జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవసాయ, మహిళా, శిశు సంక్షేమ, విద్య, పంచాయతీరాజ్, ఎస్సీ అభివృద్ధి, యువజన క్రీడలు, వైద్య ఆరోగ్య, అటవీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక, పరిశ్రమల, పోలీస్, తదితర శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు. మహిళల ఆర్థిక సాధికారతకు 172 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.18 కోట్ల 38 లక్షల 40 వేల విలువైన చెక్కులను ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను వారు పరిశీలించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ జెడ్పి



కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్మృతి వనంలోని అమరవీరుల స్మారక స్థూపము వద్ద ముఖ్యఅతిథి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పాంజలితో నివాళు లర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమములో తమ ప్రాణాలను అర్పించిన జిల్లా వాసులు పాశం సర్వరెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ముఖ్య అతిథి, ఇతర అతిథులు నివాళులర్పించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, తెలంగాణ రాష్ట్ర గొర్రెలు, మేకలు అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, వాల్మీకి బోయ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగ రావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్డిఓ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

## కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితోనే ప్రత్యేక తెలంగాణ సాధ్యం

**- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామవరం కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి జెండా ఆవిష్కరించారు.అనంతరం టూ ఇంక్లైన్ ఏరియాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలు, నీళ్లు--నిధులు--నియామకాల దోపిడీకి వ్యతిరేకంగా కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి, 14 ఏళ్లపాటు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని, భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, మోరే పార్వతి, విజయలక్ష్మి, మాజీ గౌస్, చంద్రయ్య, సూరిబాబు, సురేందర్, అశోక్, రాచపల్లి శీను, ఖాజా బక్ష, నగేష్, అన్వర్ ఖాజా, షమ్మీ, రాజేందర్, పూర్ణచంద్రరావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
తెలంగాణ ఆవిర్భావ వేడుకలను రాష్ట్రమంతా ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలోని తెలంగాణ 12వ ఆవిర్భావ వేడుకలను ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మంగళవారం జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరులయ్యారని వారి ఆశయసిద్ధి ఫలితమే రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం అని అమరులందరికి ఈ సందర్భంగా ఘనమైన నివాళులు సమర్పించనైనది. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఐలూరివెంకటేశ్వర్ రెడ్డి, స్థానిక సర్పంచి నంద్రు అశ్విని, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సిరి సంపదల మాగాణి మన ఈ తెలంగాణ పుణ్య భూమి

## సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 02:**





కోట్ల కొలదీ సిరి సంపదల మాగాణి మన తెలంగాణ పుణ్య భూమి అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలో నీ గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పథకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఏఎంసి ఛైర్మెన్ల తో కలిసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ జి యస్ కూలీలకు పనుల వద్దకు వెళ్లి రాష్ట్ర అవతరణ వేడుకలను జరుపుకున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షన్నా, వార్డు సభ్యులు ఎదుల నవీన్,పిల్లల దుర్గా, అందే అరుణ్ కుమార్, కోట రాజు, తళ్లపల్లి యాకయ్య ,మార్గం వంశీకృష్ణ, సరోజా నా, వెంకన్న, సాయిదయ్య,పద్మ సాయి, ఏఎంసిడైరెక్టర్ లుదేశగాని నాగరాజు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలను మహారాణులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అండాలు, దరావత్ సురేష్ నాయక్**

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే జూన్ 02:**





మహిళా లను మహారాణులను చేసి ఆర్థికాభివృద్ధి చెందేలా చేయడశీ కోసమే ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తోందని కొడకండ్ల ఏఎంసి చైర్మన్ నల్లా అండాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత సురేష్ నాయక్ అన్నారు. మంగళ వారం మండల కేంద్రంతో పాటుగా రామవరం , ఎదునూతుల గ్రామాల్లో సర్పంచ్ ల ఆధ్వర్యంలో మహిళా శక్తి రైతు సేవకేంద్రాలను ప్రారశీ బించారు. ఇక్కడ రైతుల కు ప్రభుత్వం ద్వారా ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ సంబంధిత ఫెస్టిసైడ్స్ లభిస్తాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా రైతులకు సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి, స్తానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్, ఎదునూతుల సర్పంచ్ ఉమా రాణి అంజయ్య , రామవరం సర్పంచ్ క్రాంతి కుమార్, ఎంపిడిఓ శంకర్ నాయక్, ఏపిఎన్ఎం నర్సయ్య గౌడ్, ఏవో , ఏఎంసి డైరెక్టర్లు, ఏఈఓ లు, ఆయా గ్రామాల మహిళా సమైక్య సభ్యులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్-2047తో ప్రపంచ స్థాయికి రాష్ట్రం!

**మేడ్చల్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు కంచెర్ల కేశవరావు**

**. కలెక్టర్ మను చౌదరితో కలిసి పోలీసు గౌరవ వందనం స్వీకరణ**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూన్ 2):**
తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు కంచెర్ల కేశవరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, డీసీపీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌లతో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌తో రాష్ట్రాన్ని ప్రపంచస్థాయిలో అగ్రగామిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రాన్ని పట్టణ, శివారు, గ్రామీణ ప్రాంతాలుగా విభజించి సమతుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు.

**ప్రజాపాలన.. పేదల సొంతింటి కల:**
ప్రజల జీవితాల్లో మార్పు కోసం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కింద 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు 17,500 గృహాలు కేటాయించామని, ఇప్పటికే 274 గృహాలు పూర్తి కాగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.34.45 కోట్లు జమ చేశామన్నారు. త్వరలోనే మరో 6,448 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

**రైతు సంక్షేమం.. మహిళా సాధికారత:**
రైతు భరోసా కింద జిల్లాలో రూ.39.06 కోట్లు, రైతు బీమా ద్వారా 37 కుటుంబాలకు రూ.1.85 కోట్లు అందించామన్నారు. యాసంగిలో 15 కేంద్రాల ద్వారా 9,638 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని, జిల్లాలో 1,661 స్వయం సహాయక సంఘాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు.

**విద్య, వైద్య రంగాల్లో పురోగతి:**
జిల్లాలోని 510 ప్రభుత్వ పాఠశాలల్లో 85 వేల మందికి మధ్యాహ్న భోజనంతో పాటు అల్పాహారం అందిస్తున్నామని, జిల్లాకు 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల' మంజూరైందని చెప్పారు. ఆల్వాల్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రి పనులు తుది దశకు చేరాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా 64,708 మందికి రూ.148 కోట్ల విలువైన వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు.

**అమరవీరులకు ఘన నివాళి:**
వేడుకల అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబ సభ్యులను కేశవరావు, కలెక్టర్ మను చౌదరి శాలువాలతో సన్మానించారు. అంతకుముందు కీసర చౌరస్తాలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మాలతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని బీఆర్ఎస్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు.గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీకే-5 షాఫ్ట్, ఆనందఖని జంక్షన్, ఆఫ్‌లోడింగ్ ప్రాంతం, రామవరం టీబీజీకేఎస్ కార్యాలయం, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం సింగరేణి హెడ్ ఆఫీస్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ, సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాలు, నీళ్లు--నిధులు--నియామకాల దోపిడీకి వ్యతిరేకంగా కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి 14 ఏళ్లపాటు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు సింగరేణి కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు, హక్కులు కల్పించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్ పాలనపై అసంతృప్తి పెరుగుతోందని, భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీసీఎం మహేందర్, పిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూరజ్, ఆంజనేయులు, సూర్యనారాయణ, జయపాల్, రాంబాబు, అరుణ్, బొట్ల స్వామి, అమరేందర్, హైమద్, బాలాజీ, గడప రాజేష్, సంతోష్, రంజిత్, దినేష్, విక్రమ్, రాజేష్, ఖాజా, పూర్ణ, షణ్ముఖ్, యాకూబ్ పాషా, నరేందర్, అమన్, షోయబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం: డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో వాసు,జూన్ 02(మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఎంపీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరులకు నివాళులర్పించి రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ, వందలాది మంది విద్యార్థులు, యువకుల ఆత్మబలిదానాలు, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చిన హామీ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన అమరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని ఆమె తెలిపారు. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నామని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రసాద్ బాబు, రాష్ట్ర సీనియర్ నాయకుడు ఆళ్ల మురళి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంద హనుమంత్, అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ఎస్సై మధుసూదన్ రెడ్డి**





**సంగారెడ్డి మీడియా టుడే జూన్ 2:-**
సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం పోలీసు సిబ్బంది జాతీయ గీతాలాపన చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడటం వెనుక వేలాది మంది ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజల త్యాగాలు ఉన్నాయని పేర్కొన్నారు. వారి త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.అలాగే ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ, రాష్ట్ర పురోగతిలో యువత కీలక పాత్ర పోషించాలని ఎస్సై సూచించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రతి ఒక్కరిలో రాష్ట్రంపై గర్వభావాన్ని పెంపొందించే సందర్భంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది.

## తెలంగాణ చరిత్రపై చెరగని సంతకం కేసీఆర్

### - ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు.



**మణుగూరు,జూన్ 02( మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీవీ కాలనీలోని ప్రొఫెసర్ జయశంకర్ టిబీజీకేఎస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా, గులాబీ జెండాలను ఆవిష్కరించిన అనంతరం నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని, మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా టిబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఊకంటి ప్రభాకర్ రావు, ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. తెలంగాణ ఆకాంక్షను ప్రజల్లో మళ్లీ రగిలించి, ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.2009లో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ ఉద్యమానికి కీలక మలుపు తిప్పిందని, సింగరేణి కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో భాగస్వాములై ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేశారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసి, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. గతంలో పరిష్కారం కాని పలు సమస్యలు కేసీఆర్ పాలనలో పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించిన వారు, ప్రజలు మరియు కార్మికుల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మునిగేల నాగేశ్వరరావు, సుద్దాల సంపత్ కుమార్, జంగం రాజ్‌కుమార్, సాంబార్ రాజశేఖర్, పీకే నాగరాజు, ఇజ్రాయిల్, ఇందూరి శంకర్, మస్తాన్, మహమ్మద్ జానీ, మాదాసి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, సింగర్ పవన్, గఫూర్, అమీనుద్దీన్, కృష్ణ, మూసా, జూనియర్ కేసీఆర్, హబీబ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు రవాణా రంగంలో ప్రవేశించడం వల్ల మహిళా సాధికారత పెరుగుతుంది

**ఎలక్ట్రిక్ ఆటో పంపిణీ**

**ఆటో డ్రైవర్ గా అదనపు కలెక్టర్ నగేష్,**

**ఆటోలో ప్రయాణించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 2**
అజివిక గ్రామీణ ఎక్స్ ప్రెస్ యోజన పథకం కింద 3,35,000 రూపాయల ధర కల్గిన మహేంద్ర ఎలక్ట్రిక్ ఆటోను మక్తా భూపతిపూర్ గ్రామానికి చెందిన కే.సంధ్య రాణి కి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంధ్య రాణి గత రెండు సం: కిత్రం గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయంలో ఉపాధి నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులు పరిశీలిన అనంతరం సంధ్య రాణినీ అర్హులు గా గుర్తించి ఆటో ను మంజూరు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..ఈ పథకం ద్వారా వెనుకబడిన ప్రాంతాలలో నివసించే ప్రజలకు సురక్షితమైన రవాణా అందుబాటులోకి వస్తుందనీ, మహిళలు రవాణా రంగంలోకి ప్రవేశించడం వల్ల మహిళా సాధికారత పెరుగుతుందనీ అన్నారు. ఆజీవిక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన (ూా+జ్) అనేది ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఒక ప్రత్యేకమైన పథకం. గ్రామీణ ప్రాంతాలలో నివసించే స్వయం సహాయక సంఘాల (ూఎ+) మహిళలకు రవాణా సేవలను నడుపుకునే అవకాశం కల్పించడం ద్వారా, వారికి అదనపు ఆదాయాన్ని మరియు ఉపాధిని అందించడం దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు.మహిళలు సొంతంగా ఆర్థికంగా ఎదగాలన్నారు. మక్తా భూపతిపూర్ లో రవాణాకు సమస్య ఉందని ,ఎలాంటి సౌకర్యం లేదని తన దృష్టికి వచ్చిన వెంబడే ఎలక్ట్రిక్ ఆటో మంజూరు చేశామన్నారు. ఆటో డ్రైవర్ గా మారి అదనపు కలెక్టర్ నగేష్ ఆటో నడిపారు. ఆటోలో ప్రయాణికులు గా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రయాణించారు. ఈ సన్నివేశం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు,అదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సరస్వతి,డి పి యం యాదయ్య, ఏ పి యం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నన్ను సస్పెండ్ చేసే అర్హత మండల అధ్యక్షుడికి లేదు

### బద్దం ఎల్లారెడ్డి



**ఇల్లంతకుంట: మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02**
నన్ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం మండలాద్యక్షునికి లేదని బద్దం ఎల్లారెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారు పదవులు పైరవీలు,కమీషన్లు తప్పా.. నీకు పార్టీని నడపడం చేత కాదు. ఒక్క ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడం చేత కాదు కానీ సస్పెండ్ చేసుడు మాత్రం తెలుసా నీ మండల అధ్యక్ష నాయకత్వం అంటే ఇప్పుడు తెలిసింది మండల ప్రజలకు . అసలు నీకేం అర్హత ఉందని ఆ పదవిలో కొనసాగుతున్నావ్ ? అని మండి పడ్డాడు షాడోతో జత కట్టి మండలాన్ని భ్రష్టు పట్టిస్తున్న మీ ముగ్గురికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు, కార్యకర్తలు గట్టిగా బుద్ధి చెప్తారు. గుర్తు పెట్టుకొండి అని ఎద్దేవా చేశారు నేను పార్టీని వదిలే ఆలోచన చేసిన రోజు నుండే పార్టీలో జరుగుతున్న అరాచకాలపై ప్రశ్నించడం మొదలు పెట్టిన. మీనిజ స్వరుపాలు బయట పెట్టిన తరువాత మీరు గ్రామాలలో ఎలా తిరుగుతారు గుర్తు పెట్టుకోండి గాలిపల్లి పి ఎ సి ఎస్ (ూాజూ ) చైర్మన్ పదవి అమ్ముకొని....గాలిపల్లి గ్రామంలో కొత్తగా వచ్చిన 82 ఏండ్ల యువ నాయకుడు సింగిరెడ్డి సుధాకర్ రెడ్డిని పార్టీలో చేర్చుకొని రాజకీయ ఆటలు ఆడుతున్న రోజే నిర్ణయించున్నాను. 7 గ్రామాల పరిధిలోని 350 మంది రైతులను ముంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన ఒక అవినీతిపరుడు ఉన్న పార్టీలో నేను ఉండనని నిర్ణయించుకున్నాకే మిమ్మల్ని ప్రశ్నించడం మొదలు పెట్టాను. అతడు పార్టీలో ఉంటే కాంగ్రెస్ పార్టీ చెడ్డ పెరు వస్తుంది అలా నేను కూడా పార్టీలో ఉంటే నాకు చెడ్డ పేరు వస్తుందని నిర్ణయించుకున్నాను కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో వచ్చిన నన్ను ఇదేంటని అడుగుతే పార్టీ నుండి సస్పెండ్ చేస్తారా ......?? నాకు నచ్చి పార్టీ లోకి రాలేదు నేను కాంగ్రెస్ పార్టీలోకి.. ఎమ్మెల్యే కవ్వంపల్లి ఇల్లంతకుంటలో పార్టీ పరిస్థితి బాగాలేదని బ్రతిమిలాడితే వచ్చి పార్టీని భుజాల మీద వేసుకొని రాత్రనక పగలనక తిండి తిప్పలు లేక కష్టపడ్డాను. ఇది నా ఒక్కడి ఆవేదన కాదు.. నియోజకవర్గం మొత్తం ఇదే పరిస్థితి.అందులో ఇల్లంతకుంట మండల మాజీ నాయకులు , కార్యకర్తలది మరి దారుణమైన పరిస్థితి.బయటకు రాని ఎంతో మంది నలిగి కుమిలి పోతున్నారు. యువ నాయకుడు గతంలో వేణుగోపాల సొసైటీని ఎన్ని కోట్లకు ముంచాడో ప్రజలకు తెలియదనుకుంటున్నావా? అధ్యక్షా ?? కష్టపడ్డ కార్యకర్తలకు కాకుండా సంచులు మోసిన వాళ్లకు పెత్తనం ఇస్తారా? ఎన్నికల వేళ ముందే చెప్పండి. మాకు డబ్బు సంచులు తెచ్చేవాళ్ళే కావాలి పేద నాయకులు వద్దు, పేద కార్యకర్తలు వద్దు అని చెప్పి ఊళ్ళల్లో తిరగండి.ఆ ముగ్గురు చేస్తున్న అరాచకాలతో జెండా మోసిన పేద నాయకులు, కార్యకర్తలు నలిగిపోతున్నారు.కష్టపడి పార్టీని నిలబెట్టిన వారిని పక్కన పెట్టి... డబ్బులు, సెటిల్మెంట్లు చూసుకునే వాళ్లకు పెద్దపీట వేస్తే కార్యకర్తల ఆవేదన ఎప్పటికైనా పేలుతుంది!గుర్తుపెట్టుకో...షాడో నిజం మాట్లాడే గొంతును ఎవరూ ఆపలేరు! ప్రజలు అన్నీ గమనిస్తున్నారు...సమయం వచ్చినప్పుడు సమాధానం కూడా వాళ్లే చెబుతారు అని బద్దం ఎల్లారెడ్డి మండి పడ్డారు.

## కరీంనగర్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### -జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 :**
అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భా వ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం..2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు.తెలంగాణ రైజింగ్-2047తో ప్రపంచ ఆర్థిక శక్తిగా రాష్ట్రంతెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్-2047 దిశానిర్దేశక పత్రాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాల ను పెంచడం, సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ

### -కేసీఆర్ ఒక్కడిగా పిడికిలి బిగించి కొట్లాడి మందిని ఏకం చేసి సాధించినదే తెలంగాణ.

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయం నందు జాతీయ జెండాను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.బీఆర్ఎస్ పతాకాన్ని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ మలిదశ ఉద్యమానికి కేసీఆర్ పిడికిలి బిగించి గులాబీ జెండా ఎత్తారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చేందుకు కేసీఆర్ తో కలిసి నడిచామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షను సాకారం చేసేందుకు పదవులకు అనేకసార్లు కేసీఆర్ త్యాగం చేశారని సబ్బండ వర్గాలు కేసీఆర్ తో కలిసి నడిచి పోరాటంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది అని గుర్తుచేశారు. ఆనాటి సమైక్య పాలకులు వల్ల తెలంగాణ అణిచివేతకు గురైందని ఖమ్మంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి లేదనే అపోహతో ఆనాడు కేసీఆర్ ను అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారని ఆరోపించారు.ఖమ్మం జిల్లా జైలులో ప్రభుత్వ ఆసుపత్రిలో కేసీఆర్ ఉన్నప్పుడు ఆయనతో కలిసి ఉద్యమాన్ని ఖమ్మం జిల్లాలో నడిపింది ఒక్కటి రెండు పార్టీలు మాత్రమే అని పువ్వాడ అన్నారు. 2009లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రకటన చేసి మళ్లీ కుట్రలు పన్నారని తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా రైఫిల్ పట్టుకొని తిరిగిన రేవంత్ రెడ్డి ఇవాళ అమరవీరులకు నివాళులు అర్పించడం గమనార్హం అన్నారు.ఇవాళ కాంగ్రెస్ పార్టీలో ఉన్న తెలంగాణ వ్యతిరేక శక్తులు ఆనాడు తెలంగాణను అణచివేయాలని కుట్రలు చేశారని కేసీఆర్ పాలనలో ప్రగతిశీల నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ కాంగ్రెస్ నమ్మకద్రోహాన్ని ప్రజలకు వివరించినా కాంగ్రెస్ హామీలకు ప్రజలు ఆకర్షితులయ్యారని అధికారంలోకి వచ్చాకా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హమీలు, గ్యారంటీలను నెరవేర్చకుండా మోసం చేసిందనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రస్తుతం నడుపుతుంది అసలు కాంగ్రెస్ నాయకులు కాదని విమర్శించారు.నాలుగు పార్టీలు మారిన రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావు గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వస్తే 11 రోజులు పస్తులు ఉన్న పవన్ కళ్యాణ్ వచ్చి నవ నిర్మాణం చేస్తాననడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు.రెండు కళ్ల సిద్ధాంతంతో చంద్రబాబు నాయుడు ఆనాడు తెలంగాణకు వ్యతిరేకంగా పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటే రేవంత్ గొప్పతనం అర్థం అవుతుందన్నారు. ఆనాడు మహారాష్ట్ర సీఎంతో చర్చించిన తెలంగాణ కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు



నిర్మాణం చేశారని కాంగ్రెస్ కుక్కమూతి పిందెలు కాళేశ్వరం ప్రాజెక్టు పై విషప్రచారం చేసి తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మండిపడ్డారు. కేసీఆర్ బీఆర్ఎస్ హయాంలో జరిగినంత ఖమ్మం జిల్లా అభివృద్ధి ఎప్పుడు ఎవరూ చేయలేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని ఇది జెన్ జీ కాలం అని యువతకు పార్టీలో ప్రాధాన్యత కల్పిస్తాం నాయకత్వం ఇస్తాం యువత కోసం నేను సైతం పక్కకి జరిగేందుకు సిద్ధంగా ఉన్నానని పువ్వాడ అన్నారు. కేసీఆర్ హయాంలో మహిళలకూ 33 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఆనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని మహిళలకు జాతీయ పార్టీలు అన్యాయం చేశాయని రాబోయే ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో యువతకు, ఉద్యమకారులకు అవకాశం ఇస్తామని ఖమ్మం కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతులు, యువత, నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కాపాడుకుంటూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉధృతం చేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పార్టీ నిర్మాణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య,మాజీ నగర,మండల అధ్యక్షులు పగడాల నాగరాజు,వీరు నాయక్, మాజీ చైర్మన్లు కూరాకుల నాగభూషణం,గుండాల(ఆర్ జేసీ ) కృష్ణ,ఖమర్,బచ్చు విజయ్ కుమార్,నాయకులు గిరిబాబు మనీషా లక్ష్మి,ఉద్యమ నాయకులు ఉప్పల వెంకట రమణ,బొమ్మెర రామ్మూర్తి,తిరుమల్ రావు,తాజుద్దీన్ మాజీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ,మక్బూల్,శీలంశెట్టి వీరభద్రం,నాగండ్ల కోటేశ్వరరావు,కూరాకుల వలరాజు,పసుమర్తి రామ్మోహన్,బుర్రి వెంకట్ కుమార్,బత్తుల మురళి,మాటేటి నాగేశ్వరరావు, పల్లా రోజ్ లీనా,బిక్కసాని ప్రశాంతి జస్వంత్,పగడాల శ్రీవిద్య,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,షకీనా,ధనలక్ష్మి లీగల్ సెల్ నాయకులు సుగుణ రావు,కొత్త వెంకటేశ్వరరావు,సిరిపురపు సుదర్శన్,వెంకటఅప్పారావు,రామారావు,ప్రదీప్, సద్దాం షేక్, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన శక్తి సామర్థ్యాలతో ప్రజా ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు - విధ్వంసం నుండి వికాసం వైపు తీసుకు వెళ్తున్నాం

## ప్రభుత్వ విప్ శ్రీనివాస రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియాటుడే జూన్ 2**

ప్రజలు ఇచ్చినశక్తి,సామర్ధ్యాలతో ప్రజా ప్రభుత్వం సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు తీసుకెళ్తున్నామని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారంఐడిఓసికార్యాలయంలో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందుగా జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్తూపం వద్ద అమరవీరులకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయానికి విచ్చేసిన విప్ యెన్నం శ్రీనివాస రెడ్డికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్ పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, ప్రజలకు జవాబుదారితనం ప్రజాస్వామిక వాతావరణం నెలకొల్పి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నట్లు తెలిపారు.స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరుల స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ప్రగతి వైపు పయనం సాగిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి సాధనకు విజన్ 2047తో ముదుకెళ్తున్నామన్నారు. ఈ లక్ష్యసాధనకు బలమైన పునాదులు వేసేందుకు గత సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు.గత ప్రభుత్వం అట్టహాసంగా తెచ్చిన ధరణితో రైతులు అలవికాని కష్టాలను ఎదుర్కొన్నారని, కాబట్టి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ధరణిని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెలంగాణ భూ భారతి చట్టం 2025ను తెచ్చినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో భూ పరిపాలనను బలోపేతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 5,010 గ్రామ పాలనాధికారులతో సహా 8,900 మంది సిబ్బందిని నియమించామని, 5,520 మంది లైసెన్సుడ్ సర్వేయర్లు సేవలను అందిస్తున్నారని తెలిపారు. భూ భారతితో రైతుల సమస్యలకు త్వరిత గతిన శాశ్వత పరిష్కారం అందిస్తున్నామని వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఉండటం పేద వారి ఆత్మ గౌరవానికి చిహ్నమని, దీనికోసం పేద కుటుంబాల వారి సొంత స్థలాల్లో ఇండ్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మొదటి విడతలో జిల్లాకు 4,434 ఇండ్లు మంజూరు చేయగా, 547 ఇండ్లు నిర్మాణం పూర్తి కాగా 3,887 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. ఇప్పటి వరకు 77.12 కోట్ల రూపాయలు మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదోళ్లకు సొంతింటి కల సాకారమైందని తెలిపారు.వ్యవసాయశాఖ ద్వారా రైతులకు ఇస్తున్న ప్రోత్సాహకాలతో వ్యవసాయ దిగుబడులలో మన రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలోనిలిచిందని అన్నారు. జిల్లాలోని 29,683 మంది రైతులకు 299 కోట్ల 35 లక్షల రూపాయలు రుణమాఫీ చేశామని, పంట పెట్టుబడికి రైతు భరోసా పథకం ద్వారా సీజన్ కు ఎకరాకు 6 వేలు చొప్పున రెండు పంటలకు సంత్సరానికి 12 వేల రూపాయలు సహాయం అందిస్తున్నామని అన్నారు. రైతుకు మద్దతు ధరను ఇవ్వడంతో పాటు ప్రోత్సాహకంగా సన్నవడ్లకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ అందచేస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 20వ తేదీన కాటారం మండలం నస్తూర్ పల్లిలో నిర్వహించిన రైతు భరోసా బహిరంగ సభలో రాష్ట్ర వ్యాప్తంగా 36,76,766 ఎకరాలకు సంబంధించిన 45,11,947 మంది రైతులకు 2,206.06 కోట్ల రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డు మన జిల్లా నుండి రైతు భరోసా నిధులు విడుదల చేయడం మన జిల్లాకు లభించిన గౌరవమని తెలిపారు. ఈ పథకం ద్వారా మన జిల్లాలోని 1,17,950 మంది రైతులకు 96 కోట్ల 63 లక్షల 22 వేల రూపాయలు ఆర్థికసాయం అందించామనిఅన్నారు.అన్నదాత మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వమే వార్షిక ప్రీమియం చెల్లిస్తూ రైతుబీమా అమలు చేస్తున్నామని అకాల మరణం చెందిన రైతు కుటుంబానికి 5 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఈ పథకానికి 72 వేల 58 మంది రైతులు నమోదు కాగా మరణించిన 256 మంది రైతులలో ఇప్పటి వరకు 167 మంది రైతు కుటుంబాలకు 8 కోట్ల 35 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించామని, మిగిలిన 89 మంది రైతుల కుటుంబాలకు 4 కోట్ల 45 లక్షల రూపాయలు త్వరలోనే మంజూరు చేయనున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం పథకం గురించి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసిన మొదటి వాగ్దానం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని, ఈ పథకం ద్వారా ఆడ బిడ్డలు ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 1.98 కోట్ల మంది మహిళలు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలు చేయగా 105. 87 కోట్ల రూపాయలు ఆదా జరిగిందని వివరించారు. ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును నెలవారిగా ప్రభుత్వం ఆర్టీసికి చెల్లిస్తున్నదని, దీనివల్ల ఆర్టీసి ఆర్థికంగా బలోపేతమవుతోందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం విజయపథంలో కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు.కొత్త రేషన్ కార్డులు లేక ఎందరో పేదలు సంక్షేమ పథకాలకు దూరమయ్యారని ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు మంజూరుతో పాటు కుటుంబ సభ్యులట్ పరిమితితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి 6 కిలోలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లాలో 277 చౌక దుకాణాల ద్వారా నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. జిల్లాలో 1,38,747 రేషన్ కార్డులు ఉండగా వాటిలో 3,93,919 మంది సభ్యులు నమోదై ఉన్నారని వీరి కోసం ప్రతి నెలా 2,530 టన్నులు బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 49 ప్రభుత్వ సంక్షేమవసతిగృహాల్లోని 5,774 మంది విద్యార్థులకు ప్రతి నెలా 668.62 క్వింటాళ్ళు, 439 పాఠశాలల్లోని 25,250 మంది విద్యార్థులకు ప్రతి నెలా 721.43 క్వింటాళ్లు అలాగే 512 అంగన్వాడీ కేంద్రాలకు 203.50 క్వింటాళ్లు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. జిల్లాలో 15,870 నూతన రేషన్ కార్డులు ఇచ్చి 45,951 మంది కుటుంబ సభ్యులను నమోదు చేశామని అలాగే పాత రేషన్ కార్డుల్లో 29,166 మంది అదనపు కుటుంబ సభ్యులను నమోదు చేయగా మొత్తం 75,117 మంది లబ్ధిపొందుతున్నారని తెలిపారు.వంట గ్యాస్ సిలెండర్ భారం నుంచి పేదలకు ఉపశమనం కల్పించేందుకుమహాలక్ష్మి గ్యాస్ పథకం ద్వారా 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ అందిస్తున్నామని,ఈ పథకం ద్వారా జిల్లాలో 68,311 మంది కుటుంబాలకు లబ్ధిచేకూరినట్లు తెలిపారు. కాగా ఇప్పటి వరకు 2,36,243 గ్యాస్ సిలెండర్లు సరఫరా చేశామని, ఇందుకు అయిన 6 కోట్ల 55 లక్షల సబ్సిడిని ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు గురించి మాట్లాడుతూ వానాకాలంలో 25,309 మంది రైతుల నుండి 1,17,107 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి 279.64 కోట్లు మరియు 54.63 కోట్లు బోనస్ చెల్లించామని అన్నారు. అలాగే యాసంగిలో ఇప్పటి వరకు 10,833 మంది రైతుల నుండి 80 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి 79 కోట్ల 30 లక్షలు చెల్లింపు చేశామని తెలిపారు. జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మక్కలు దిగుబడి వచ్చిందని, నిల్వ చేసేందుకు స్టోరేజి లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో జిల్లాలోని జిన్నింగ్ మిల్లులు, పిఎసిఎస్ గోదాములతో పాటు ఇతర జిల్లాలలో మక్కలు స్టోరేజికి చర్యలు తీసుకోవడంతో కొనుగోలు సజావుగా పూర్తి చేసి 460 మంది అన్నదాతలకు 5.42 కోట్లు చెల్లింపులు చేశామని తెలిపారు.ఒకపుడు విద్యుత్తు కొరత గురించి మాట్లాడుకునే తెలంగాణ, నేడు విద్యుత్తు భవిష్యత్తును రూపొందించే తెలంగాణగా మారిందని తెలిపారు. ప్రజాబాట పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టి విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్తు ఇస్తున్నామని పేర్కొంటూ జిల్లాలో 47,093 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లకు ఉచిత విద్యుత్తు ఇస్తున్నామని తెలిపారు. 200 యూనిట్లులోపు విద్యుత్తు వినియోగిస్తున్న 60,599 మంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు గృహజ్యోతి పథకం ద్వారాఉచిత విద్యుత్తు ఇస్తున్నామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 46.22 కోట్లు ప్రభుత్వమే విద్యుత్తు సంస్థలకు చెల్లించినట్లు వివరించారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి శ్రీకారం చుట్టామని తెలిపారు కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి దురదృష్టవశాత్తు దూరమైతే ఆ కుటుంబం పడే మానసిక వేదన ఒకటైతే వాళు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులు చెప్పలేనివని, ఒక్క సంఘటనతో ఆ కుటుంబం రోడ్డున పడుతుందని అందుకే ఒక గొప్ప మానవీయ పథకాన్ని నేడు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ పథకం తెచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం ద్వారా 5 లక్షల రూపాయల బీమా అందించనున్నామని వివరించారు.గ్రామీణ ప్రజల పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టిందని అంటూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో ఉన్న సమ్మక్క-సారక్క మహిళా జిల్లా సమాఖ్యలో 87,134 మంది మహిళలు 364 గ్రామ సంఘాల్లో 8,355 సంఘాలు నమోదైఉన్నాయని అన్నారు. సామాజిక భద్రతా పథకం ద్వారా దివ్యాంగులకు 4,016 రూపాయలు, ఇతరులకు 2,016 రూపాయలు పింఛన్లు అందిస్తున్నామని, జిల్లాలో 54,482 మందికి ప్రతి నెలా 13.10 కోట్ల రూపాయలు పింఛన్లు చెల్లిస్తున్నామని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 6,827 సంఘాలకు 257.90 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజి ఇవ్వడం లక్ష్యం పెట్టుకోగా ఇప్పటి వరకు 3,038 సంఘాలకు 235.44 కోట్లు బ్యాంకు లింకేజి అందించామని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధులు పెంపునకు చేపట్టిన స్త్రీ నిధి ద్వారా 28 కోట్ల రుణాలు అందించడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 20.94 కోట్ల రుణాలు మంజూరు చేశామని స్పష్టం చేశారు.వ్యవసాయ ఆధారిత జీవనోపాధుల క్రింది జిల్లాలో రెండు రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఆహార ఉత్పత్తి గోదాం నిర్మాణానికి 30 లక్షలు, అదే విధంగా పశు ఆధారిత జవనోపాధుల క్రింద 1.18 కోట్లు మంజూరు చేశామని వివరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు సౌర విద్యుత్తు ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఆర్టీసికి బస్సులు అద్దెకు ఇవ్వడం నుండి క్యాంటీన్ల ఏర్పాటు వరకు విభిన్న వ్యాపార సంస్థలను మహిళలే నిర్వహించే విధంగా అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 11 మండలాలలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు 11 ఆర్టీసి బస్సులు అద్దెకు పెట్టగా ఇవ్వగ ప్రతినెలా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదాయం వస్తున్నదని పేర్కొన్నారు.విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ శాఖల విద్యార్థులకు 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచామని తెలిపారు.విద్యార్థుల పోషణ, విద్యా ఫలితాలు మెరుగునకు రెండు నూతన పథకాలను బడ్జెట్ లో ప్రవేశపెట్టామని వాటిలో ఒకటి ఫ్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు పోషకాలతో బ్రేక్ ఫాస్ట్ అందించడం, రెండోది ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకమని తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతిలో 98.36 శాతం ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో 11వ స్థానంలో నిలిచామని, పాఠశాలలు పున:ప్రారంభంనాడు 21వస్తువులతోవిద్యార్థులకు ెల్కమ్కిట్స్అందచేయనున్నామని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో మే 11 నుండి 17 వరకు 7 రోజులు, 7 అంశాలపై విద్యావారోత్సవాలు నిర్వహించామని, ఈ సందర్భంగా 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులను, ఇంటర్మీడియట్ లో అత్యధికమార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులనుసన్మానించు కునలన్నామని తెలిపారు. జాతీయస్థాయి క్రీడా పోటీల్లో జిల్లాకు గుర్తింపు తెచ్చిన ముగ్గురు క్రీడాకారులకు 10 వేలు చొప్పున నగదు బహుమతి, ప్రశంసా పత్రాలతో సత్కరించామని తెలిపారు. అధునాతన వసతులతో నాణ్యమైన కార్పోరేట్ విద్యను అందించేందుకు గాంధీ నగర్ లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టగా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వంప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రభుత్వం కొలువుదీరిన 48 గంటల్లోనే 5 లక్షలున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి ప్రజలకు కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు 679 మందికి 3.17 కోట్ల విలువైన నెట్ వర్క్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు అందించామని, టి హబ్ ద్వారా 7,132 మందికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశామని, ఔషది ద్వారా 23,465 మందికి వైద్యసేవలు అందించామని తెలిపారు. జిల్లాలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్, మహాదేవపూర్ ఆరోగ్య కేంద్రంలో 21 మందికి 387 డయాలసిస్ సెషన్స్ నిర్వహించామని అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 9.6 కోట్లతో అదనపు అంతస్థు నిర్మాణం, 4 కోట్లతో సిటి స్కాన్, 40 లక్షలతో వెంటిలేటర్లు ఏర్పాటు చేశామని, మరో 12 కోట్లతో ఎంఆర్ఐ యంత్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ అత్యాధునిక పరికరాలు ఏర్పాటుతో పేదలు వైద్య సేవలకు పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చేశామని అన్నారు.ర ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఓసి వర్గాల యువతకు ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం అనే ప్రతిష్టాత్మక పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం అమలుకు 6 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ లో ప్రతిపాదించామని, ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు అవకాశం కల్పించగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని తెలిపారు.అంగన్వాడీలలో పేద కుటుంబాల పిల్లలు ప్రాథమిక విద్యను అభ్యసిస్తుంటారని వారి ఆరోగ్య పరిరక్షణకు భోజనంతో పాటు పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి కోడిగుడ్లు, బాలామృతం, పల్లి, చిరుధాన్యాల చిక్కిలు వంటి పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని రెండు ప్రాజెక్టుల పరిధిలో 644 అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నామని, 4,631 మంది గర్భిణీలు, బాలింతలకు, 6 నెలల నుండి 3 సంవత్సరాలున్న 11,417 మంది చిన్నారులకు, 3 నుండి 6 సంవత్సరాలున్న 8,692 మంది ప్రీ స్కూల్ పిల్లలకు పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. మహాముత్తారం, పలిమెల మండలాల్లో 13 అంగన్వాడీ కేంద్రాలు నిర్మాణానికి, 3 కేంద్రాల మరమ్మత్తులకు 2.18 కోట్లు మంజూరు చేశామని, 10 కేంద్రాలు ఆధునీకరణకు, 50 కేంద్రాల్లో మంచినీరుకు, 64 కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి 83 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. 34 కేంద్రాల్లో వాల్ పెయింటింగ్ 19.89 లక్షలు మంజూరు చేశామని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం 65 లక్షల విలువైన పరికరాలు, ఆర్థిక పునరావాసం క్రింద 28 మంది లబ్దిదారులకు 19.50 లక్షలు సబ్సిడి మంజూరు చేశామని అన్నారు. వివాహ ప్రోత్సాహకం క్రింద వివాహం చేసుకున్న 20 దివ్యాంగ జంటలకు 13 లక్షలు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. 23 లక్షల వ్యయంతో వికలాంగులకు కమ్యూనిటి హాలు, 1.10 కోట్లతో చిల్డ్రన్స్ హోం నిర్మించామని తెలిపారు. కాళేశ్వర ముక్తీశ్వర దేవాలయ అభివృద్ధికి ప్రభుత్వం 200 కోట్లు మంజూరు చేయగా ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారని తెలిపారు. గత నెల మే 21 నుండి జూన్ 1వ తేదీ వరకు కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో సరస్వతి అంత్య పుష్కరాలను ఘనంగా నిర్వహించుకున్నామని, భక్తులు సరస్వతి అంత్య పుష్కరాల్లో పుష్కర స్నానాలు ఆచరించి సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారని తెలిపారు. సరస్వతి ఆది,అంత్యపుష్కరాలు నిర్వహణతో పాటు చాళుక్యులు, కాకతీయుల నాటి శిల్పకళకు పునర్జీవం కల్పించేందుకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో 1.20 కోట్లతో నిర్మించిన మ్యూజియంను మే 21న సరస్వతి అంత్య పుష్కరాలు ప్రారంభ రోజున రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నో ఏండ్లు నాటి శిలాసంపద పరిరక్షణకు మ్యూజియం నిర్మాణం చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబును అభినందించారు. జిల్లా యంత్రాంగం 12 రోజులు నిర్విరామ సేవలతో సరస్వతి అంత్య పుష్కరాలను దిగ్విజయంగా నిర్వహించుకున్నామని, పుష్కరాలకు చక్కటి ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని, దేవాదాయ శాఖను, సహకరించిన భక్త మహాశయులను, పుష్కరాల సమాచారం విశ్వవ్యాప్తం చేసిన పాత్రికేయులను ప్రత్యేకంగా అభినందించారు.జిల్లాలో జనగనణ కార్యక్రమం మే 10వ తేదీ నుండి ఈ నెల 9వ తేదీ వరకు పూర్తి డిజిటల్ మోడ్ లో జరుగనుందని, జిల్లాలో మొత్తం 1,51,295 గృహాలను గణన చేయాల్సి ఉండగా 699 మంది ఎన్యూమరేటర్లను, 115 మంది సూపర్వైజర్లను, 20 మంది సూపర్వైజర్లను నియమించామని తెలిపారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టి పాలనలో మార్పుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. అధికారులు నేరుగా ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించడం, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన చిట్ట చివరి లబ్దిదారులకు చేరేలా చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, నాణ్యమైన విద్య, వ్యవసాయం, పారిశుద్ధ్యం, నీటి సరఫరా, రోడ్లు, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్కార్డులు, ఉపాధికల్పన, డ్రగ్స్ నిర్మూలన, ప్రయాణికులు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరాలన్న లక్ష్యంతో రహదారుల భద్రతపై అ లైవ్.... అరైవ్ కార్యక్రమాలను చేపట్టామని వివరించారు.ఈ సందర్భంగామారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులు, సాంస్కృతిక సారథి కళాకారులతో ఫోటోలు దిగారు. తదుపరి హై టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలే తెలంగాణకు దిక్సూచి

**- చేవెళ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు**



**చేవెళ్ల జూన్ 02 (మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాలు, ప్రజల ఆకాంక్షలు, ఉద్యమకారుల పోరాట ఫలితమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల, మున్సిపాలిటీ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెదొళ్ల ప్రభాకర్, మాజీ ఇన్‌చార్జ్ దేశమల్ల ఆంజనేయులు జాతీయ జెండాతో పాటు బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 ఏళ్ల ఉద్యమంలో నిరాహార దీక్షలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు, బంద్‌లు, అరెస్టులు, మిలియన్ మార్చ్‌లు, సాగరహారాలతో తెలంగాణ సాధన కోసం ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. కేసీఆర్ ఆమరణ దీక్ష ఉద్యమానికి దిశానిర్దేశం చేసిందని, అమరవీరుల త్యాగాలు రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించాయని పేర్కొన్నారు. అమరుల ఆశయాల సాధనకు బీఆర్ఎస్ కట్టుబడి ఉందని తెలిపారు. ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలు, ఉద్యమకారులకు వందనాలు తెలియజేశారు.కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ మల్గారి విజయ్ భాస్కర్ రెడ్డి, ఉద్యమకారులు శేరి రాజు, కౌన్సిలర్లు సువర్ణ చందు, శ్రీనివాస్ రెడ్డి, మంగమ్మ మల్లేష్, తలారి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రామాగౌడ్, జావేద్, పాండు, శేరి శివారెడ్డి, మాణిక్యరెడ్డి, దండు సత్యం, బ్యాగరి నర్సింలు, దేవుని పురుషోత్తం, అత్తిలి భాస్కర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రవికుమార్, చాకలి కృష్ణ, టి.రాజు, కృష్ణ, పృథ్వీరాజ్, మహేందర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం

## -ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల జూన్ 02 (మీడియా టుడే):**
తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని, వారి ఆశయాల సాధనే ప్రతి ఒక్కరి లక్ష్యంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుని వారికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్-మీడియా టుడే-జూన్ 2:**



రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో మంగళవారం మాల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా మ్యాకల గంగాధర్, ఉపాధ్యక్షులుగా నర్సయ్య, ప్రధానకార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా మ్యాకల రాజారెడ్డి, మ్యకల గోపాల్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమలో అంబేద్కర్ సంఘం నాయకులు అక్కవత్తుల అభికృష్ణ, రఘు, సురేష్, కాయితి సంజీవ్, మ్యాకల శ్రీను, రాకేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక చేయూత

**రాయికల్-మీడియా టుడే-జూన్ 2:**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థులైన న్యాతగిరి సంజన, ధోనిపాల రాజధీపక్ లకు ట్రిబుల్ ఐటిలో సీటు రాగా ... ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వారు అడ్మిషన్ ఫీజు కూడా చెల్లించాలేని స్థితిలో ఉన్నారని తెలుసుకున్న భూపతిపూర్ విద్యాభిమానులు తమ వంతుగా 52,000 రూపాయలను మంగళవారం అందజేశారు. అలాగే సామాజిక కార్యకర్త బోనాల సునీత సహకారంతో హోప్స్ ఫౌండేషన్... డాక్టర్ మైత్రి 6సంవత్సరాల విద్యకు అయ్యే ఖర్చులను తామే భరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తపరుస్తూ తమ పిల్లల ఉన్నత చదువుకు సహరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు, విద్యార్థులు కూడా ఉన్నతంగా చదివి గ్రామానికి, సహకరించిన దాతలకు పేరు తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాచామనేని రాజశేఖర్ రావు, అన్నవేని వేణు, బొల్లేచిన్నయ్య, జక్కుల ప్రసాద్, నలువాల రాము, బొడ్డుపెల్లి వంశీ, సింగు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి కొత్త రూపు ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా**

**మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా.గోవిందరావుపేట మండలం జూన్02(మీడియా టుడే)**
ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి కొత్త రూపుదిద్దుకుంటుందని, ఇందిరమ్మ ఇండ్ల తో పేదవారి సొంతింటి కల సహకారం అవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గోవిందరావుపేట మండలం రంగాపూర్ గ్రామంలో 27 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసి, ఇండ్ల నిర్మాణాలకు,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల నిధులతో జాతీయ రహదారి-163 నుండి రాఘవపట్నం వరకు రహదారి విస్తరణతో పాటు జంపన్న వాగుపై వంతెన నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా రాఘవపట్నం-ఇప్పలగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో రూ.4 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించిన 98 ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాల కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గృహ ప్రవేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరడం ప్రతి కుటుంబ జీవితంలో ఒక మధురమైన ఘట్టమని,పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని స్పష్టం చేశారు.జాతీయ రహదారి నుంచి రాఘవపట్నం రహదారి విస్తరణ పనులు పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని,మేడారం మహా జాతరకు ఉపయోగపడుతుందని నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇప్పలగడ్డ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా మంత్రి అనసూయ సీతక్కను శాలువతో సత్కరించి ఇండ్లను మంజూరు చేసినందుకు అభినందనలు తెలియజేశారు. అనంతరం మంత్రి సీతక్క గ్రామస్తులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, రాఘవపట్నం సర్పంచ్ రామ్మోహన్, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, ఎంపీ ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సంస్థాగత బలోపేతమే విజయానికి పునాది: డాక్టర్ గౌతమ్ రావు

**యాదగిరిగుట్టలో ఘనంగా ముగిసిన బీజేపీ ప్రశిక్షణ మహాభియాన్--2026**

**కార్యకర్తలు దేశసేవే ధ్యేయంగా ముందుకు సాగాలి**

**మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమారోప కార్యక్రమం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే,(జూన్ 2):**
పార్టీ సిద్ధాంతాలపై సమగ్ర అవగాహనతో కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లాలని, సంస్థాగత బలోపేతమే విజయానికి పునాదిగా నిలుస్తుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావు అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్--2026లో భాగంగా యాదగిరిగుట్టలో మంగళవారం నిర్వహించిన సమారోప (ముగింపు) కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మేడ్చల్ మల్కాజ్గిరి రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ గౌతమ్ రావు మాట్లాడుతూ,... పార్టీ కార్యపద్ధతి, సిద్ధాంతాలు, లక్ష్యాలపై సమగ్ర అవగాహన కలిగి దేశసేవే ధ్యేయంగా కార్యకర్తలు ముందుకు సాగాలని సూచించారు. ప్రతి కార్యకర్త సమాజంతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలని, వారి నిస్వార్థ సేవాభావం, క్రమశిక్షణ, అంకితభావమే పార్టీ విజయాలకు ప్రధాన కారణమని కొనియాడారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలకు చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు, కామారెడ్డి జిల్లా ఇన్‌చార్జి పట్లోళ్ల విక్రం రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లాల తిరుమల్ రెడ్డి, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కంజుల సుగుణ రెడ్డి, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు అమర మోహన్ రెడ్డి, గోనె శ్రీనివాస్, బుద్ధవరం లక్ష్మి వేణుగోపాల్, జిల్లా మీడియా కన్వీనర్ చలవాది ప్రవీణ్ రావు, మేడ్చల్ రూరల్ జిల్లాలోని 19 డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రశిక్షకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# దరఖాస్తులకు ఆహ్వానం

**రాయికల్-మీడియా టుడే-జూన్ 2:**
జగిత్యాల జిల్లలో నూతనంగా మంజురైన 69పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం నుండి స్థానిక ప్రాథమిక పాఠశాలలో ప్రారంభిచడం జరుగుతుందని.. ఈ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించడానికి గాను 69మహిళా భోదకులు మరియు 69 మంది మహిళా ఆయాల పోస్టులకు మహిళా అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. ఉపాధ్యాయ పోస్టుకు ఇంటర్మీడియట్ చదివిన వారు, ఆయాగా పని చేయుటకు 7వ తరగతి ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులని... ఉపాధ్యాయులకు గౌరవ వేతనం 8000, ఆయాకు గౌరవ వేతనం 6000 రూపాయలు...18 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల వరకు (ఎాజ/ఎా/దీజ/ఎబొా) వారికి 5 సంవత్సరాల సడలింపు మాజీ సైనిక ఉద్యోగులకు మూడు సంవత్సరాల సడలింపు మరియు దివ్యాంగులకు 10 సంవత్సరాల సడలింపు) స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మండల విద్యాధికారి కార్యలయంలో దరఖాస్తులను అందించాలని సూచించారు.

# అర్ధరాత్రి వేళ అక్రమ మట్టి రవాణా

## అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 2**



నర్సాపూర్ మండలం మంతూర్ గ్రామ పరిధి నుంచి భారీ ఎత్తున అక్రమ మట్టి రవాణా జరుగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాత్రి 12 గంటలు దాటిన తర్వాత కూడా వందలాది టిప్పర్ల ద్వారా అతివేగంగా మట్టిని నర్సాపూర్ మీదుగా గుమ్మడిదల ప్రాంతానికి తరలిస్తున్నారని సమాచారం.ఈ అక్రమ రవాణా కారణంగా రహదారులు దెబ్బతినడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో టిప్పర్ల రాకపోకల వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున మట్టి తరలింపు జరుగుతున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అక్రమ మట్టి రవాణాపై వెంటనే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని మరియు జిల్లా అధికారులను కోరుతున్నారు. ప్రజల భద్రత, ప్రభుత్వ ఆదాయ పరిరక్షణ దృష్ట్యా ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు అవసరమని వారు డిమాండ్ చేశారు.

# ఎర్రవల్లి లోఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మర్కుక్ జూన్ 2 (మీడియా టుడే)**



మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా న్ని గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమా న్ని ఉద్దేశించి సర్పంచ్ కవిత రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సబితా కరుణాకర్, మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ ఇటమైన కనకయ్య, మాజీ ఎంపిటిసి తుమ్మ ధనలక్ష్మి కృష్ణ వార్డు సభ్యు లు పద్మా నాగేష్, వసంత యాదగిరి, చేవెళ్ల గణేష్ , కుంట శీను, శేఖర్, కరుణేష్, కూర రాజు మరియు గ్రామ యువకులు చింతకాయల స్వామి, శ్రీశైలం , కుంటసత్యం, సంఘ నవీ న్, గీసు మల్లేశం మరియు గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి మరియు గ్రామ ప్రజ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిలుకూరు :-జూన్ 2( మీడియా టుడే )**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామాపురం గ్రామంలో సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ ఆధ్వర్యం లో జెండా పండుగ నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్టంగా ఏర్పడడం కోసం కొన్ని దశాబ్దాలుగా జరిగిన పోరాటాలను గుర్తు చేశారు దొడ్డి కొమరయ్య,చాకలి ఐలమ్మ పోరాటాలు స్ఫూర్తిగా తీసుకొని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఏర్పాటు కోసం శ్రమించిన విధానాన్ని కొనియాడారు ఎంతోమంది తెలంగాణ రాష్ట్రం కోసం అమరులయినా శ్రీకాంతాచారి, యాదగిరి, యాదయ్య, వేణుగోపాల్ రెడ్డి కానిస్టేబుల్ కృష్ణయ్య వారిని స్మరిస్తూ నివాళులర్పించారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కీలక పాత్ర పోషించినటువంటి విద్యార్థులు విద్యార్థి సంఘాల జేఏసీలు ప్రొఫెసర్ల జేఏసీలు డాక్టర్ల జేఏసీలు న్యాయవాదుల జేఏసీలు వివిధ రాజకీయ పార్టీలు తమ వంతు కృషిగా సాగరహారం సమరభేరి మిలియన్ మార్చ్ సకల జనుల సమ్మె అంటూ వివిధ కార్యక్రమాలను చేశారని ఆ కార్యక్రమాల ప్రతిఫలమే నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, ఉపసర్పంచ్ పాయిలి చంద్రకళ నరసింహారావు, వార్డు మెంబర్లు గన్నా కోటేశ్వర్ వర్మ, వేమూరి కృష్ణయ్య, సాదే శ్రీదేవి, పాయిలి వెంకటనారాయణ, వేర్పుల పాపారావు, కార్యదర్శి కిరణ్, నల్లబోతు సత్యనారా యణ ,రాయబారపు వెంకటేశ్వర్లు, పాయిలి కోటేశ్వరరావు, షైక్ హస్నా, మీసాల లింగయ్య, నిగిడాల వీరయ్య, సాదే నాగేశ్వరరావు,అమరగాని నాగరాజు,పాయిలి నర్సింహారావు, షైక్ మస్తాన్,వేముల వెంకయ్య కట్టేకోలా.శ్రీను,వేముల సుగుణ,ఆలేటి పద్మ,మీసాల వెంకటరమణ,ఆలేటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్లో ఈనెల 30 వరకు పోలీస్ ఆంక్షలు అమలు అనుమతి తప్పనిసరి

### -సి పి గౌష్ ఆలం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూన్ 02 : నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈనెల 30 వరకు ఆంక్షలు విధిస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రకటించారు . ముందస్తు అనుమతులు లేకుండా సభలు ,సమావేశాలు , ర్యాలీలు నిర్వహించకూడదని స్పష్టం చేశారు . మారణాయుధాల ప్రదర్శన , రణగోణ ధ్వనులు చేయడం నేరమని స్పష్టం చేశారు . నిబంధనలు అతిక్రమిస్తే హైదరాబాద్ పోలీస్ చట్టం 1348 ఫసలి ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## కరీంనగర్ అర్బన్ బ్యాంకులో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూన్ 02 : కరీంనగర్ పట్టణం సహకార అర్బన్ బ్యాంకు కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా బ్యాంకు అధ్యక్షుడు కర్ర రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగరవేసి ..సిబ్బందికి , ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన ఎందరో మహానుభావులకు నివాళులర్పించారు . తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన కొనియాడారు . ప్రజల సంక్షేమం , ఆర్థిక పురోగతిలో బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు(లోకల్ కోర్టు)ఏటూరునాగారం

**ములుగు జిల్లా ఏటూరునాగారం జూన్ 02(మీడియా టుడే)**

ఏటూరునాగారంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 03-06-2026న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (లోకల్ కోర్టు) నిర్వహిస్తున్నట్లు ౧+ చీూణజూ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి. వేణుగోపాల చారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ లోకల్ కోర్టులో విద్యుత్ వినియోగదారులు తమకు ఎదురవుతున్న వివిధ రకాల సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు సమర్పించవచ్చని ఆయన పేర్కొన్నారు. పరిష్కరించే సమస్యలు:విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి.వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల.లోపాలు ఉన్న మీటర్ల మార్పిడి, నూతన సర్వీసుల మంజూరు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పిడి.వాడకానికన్నా హెచ్చు మొత్తంలో వచ్చిన బిల్లులు.కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు వంటి సమస్యలు తేదీ: 03 జూన్ 2026సమయం: ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించ బడతాయి. వేదిక: విద్యుత్ కార్యాలయ ఆవరణ, ఏటూరునాగారం.౧+ చీూణజూ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఫోరం చైర్మన్ శ్రీ ఎన్.వి. వేణుగోపాల చారి (సెల్: 8712481311), ఫైనాన్స్ మెంబర్ శ్రీ ఎన్. దేవేందర్ (సెల్: 8712481316), స్వతంత్ర సభ్యులు శ్రీ ఎం. రామారావు (సెల్: 8712481485) కోరారు

## మల్లంపల్లిలో మువ్వన్నెల జెండా ఆవిష్కరణ: అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు



**జేడీ మల్లంపల్లి,జూన్ 02(మీడియా టుడే ).**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్లంపల్లిలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల ప్రాణత్యాగాల ఫలితంగానే జూన్ 2, 2014న "నీళు ్లు, నిధులు, నియామకాలు" అనే ఉద్యమ నినాదంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకారమైందని గుర్తుచేశారు; ఆ అమరవీరుల ఆశయాలకు అనుగుణంగానే, మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేస్తూ గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ గర్వకారణమైన వేడుకలో ఉప సర్పంచ్ అంకం సురేష్, వార్డ్ మెంబర్లు గొల్లెల సారంగపాణి, చెన్నబోయిన కవిత మహేందర్, పాషా, జింక వేణు, పాలపర్తి రమాదేవి హనుమంతు, దయ్యాల కవిత చంద్రమౌళి, కొంగరి నరేందర్, కార్యదర్శి నిరంజన్ రెడ్డి, విటల్, ూూూ సునీత, గ్రామ అధ్యక్షుడు రాము, జిల్లా సెక్రెటరీ దేవేంద్ర చారి, ముత్యాల వెంకన్న, గుండబోయిన చంద్రయ్య, వనమా వేణు, మనము శీను, హైమద్ పాషా, గొర్రె కుమార్, కొలిపాక శ్రీనివాస, కుడితాల విజేందర్, రామ్ రెడ్డి, కక్కెర్ల సాంబయ్య, ల్యాద లక్ష్మణ్, షాపూర్ సుధాకర్, తాళ్లపల్లి సాంబయ్యలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

## జెండా ఆవిష్కరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**మెదక్ జిల్లా మీడియా టుడే జూన్ 2**

12 వ తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల శుభ సందర్భంలో ప్రజలందరికీ నా శు భాకాంక్షలు. మనం స్వప్నించి, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు 12 వ వసంతం ముంగిట నిలిచిన ఉజ్వల సందర్భంలో 60 ఏండ్ల పోరాట చరిత్రనీ, పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్నీ ఘనంగా తలుచుకుందాం. భవిష్యత్తు పురోగమనానికి మహోన్నతమైన ప్రేరణగా మలుచుకుందాం.తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి కర్మాగార భూగర్భ గనుల శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాక ఆవిష్కరణ గావించి అమరవీరులకు నివాళులర్పించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై మంత్రి మాట్లాడుతూ తెలంగాణ విషయమై అహింసాయుతంగా, శాంతియుత పంథాలో వివేకం పునాదిగా, వ్యూహాత్మకంగా సాగిన మలిదశ ఉద్యమంలోకి క్రమక్రమంగా అన్ని వర్గాలు చేరాయి. ఈ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మేధావులు, విద్యా వంతులూ, ఉద్యోగ ఉపాధ్యాయులు, కవులు, కళాకారులూ, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలూ కుల మత భేదాలకు అతీతంగా, సిద్ధాంత రాద్ధాంతాలకు తావివ్వకుండా ఏకోన్ముఖులై కదిలారు. వారందరికీ సవినయంగా నమస్కరిస్తున్నాను. స్వరాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగధనులైన అమరులకు హృదయ పూర్వకంగా నివాళులర్పిస్తున్నాను. అమరుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం మనసా వాచా కర్మణా అంకితమైంది.తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాల పోరాటం తదుపరి స్వరాష్ట్రాన్ని సాధించుకుంది. ప్రజల ఆశయం జయించి, 2014 జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.తెలంగాణ ఆవిర్భవించిన నాటి దృశ్యం గుర్తుచేసుకుంటే... నేడు అస్పష్టతలను, అవరోధాలను అధిగమిస్తూ తెలంగాణ దేశంలోనే అత్యంత బలీయమైన ఆర్థికశక్తిగా ఎదగడం ఒక చారిత్రాత్మక విజయం.తెలంగాణ ఏయే రంగాలలో ధ్వంసం చేయబడిందో ఆ రంగాలన్నింటినీ మళ్లీ చక్కదిద్ది సమాజాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యతను చేపట్టామని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది.ఈ సందర్భంగా మన జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు మీ ముందుంచుతున్నాను .ప్రభుత్వం ప్రజాపాలన, పారదర్శక పాలన సమాజంలోని అన్నీ వర్గాలకు స్వేచ్ఛ, సామాజికన్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**మహాలక్ష్మి**

(ూజ)మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 4 కోట్ల 19 లక్షల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 149 కోట్ల 27 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.

**గృహజ్యోతి**

200 యూనిట్లలోపు విద్యుత్ గృహజ్యోతి కార్యక్రమం ద్వారా వినియోగించుకుంటున్న అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుంది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 29 వేల 471 మంది వినియోగదారులకు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 100 కోట్ల 40 లక్షల సబ్సిడి అందచేసింది.500 రూపాయలకే వంట గ్యాస్:ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 961 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికిగాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం :**

బడుగు బలహీన వర్గాల ప్రజల సొంత ఇంటి కళను సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో మొదటి విడతలో రూ.454.90 కోట్ల బడ్జెట్తో మొత్తం 9,098 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. మంజూరైన ఇండ్లలో ఇప్పటికే 7,146 ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమై. అందులో 3681 గృహాలు ఇప్పటికే స్లాబ్ స్థాయికి మరియు పూర్తి స్థాయి నిర్మాణానికి చేరుకోగా, మిగిలిన ఇండ్లన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటివరకు 5,816 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రూ. 146.32కోట్లను నేరుగా జమ చేయడం జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -భాగంగా జిల్లాకు మొత్తం 2,182 ఇండ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని కేటాయించడమైనది. ఏప్రిల్ 20 నుండి 26 వరకు నిర్వహించిన మొదటి సంక్షేమ వారంలోనే 1,040 గృహ ప్రవేశాలను విజయవంతంగా పూర్తి చేశాము.

**టిజి -- ఐపాస్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిజి ఐపాస్ విదానంలో ఇప్పటివరకు 1398 పరిశ్రమలు 12,916.18 కోట్ల పెట్టుబడితో 27,325 మందికి ఉపాది కల్పించడానికి ఏర్పాటు అవుతున్నాయి. టి. జి ఐపాస్ పద్దతి ద్వారా 1,398 యూనిట... యూనిట్లకు సంబందించి 3,377 అనుమతులకు ధరఖాస్తు చేసుకోగా ఇందులో 2,805 అనుమతులు వివిధ విభాగముల నుండి ఇవ్వడం.రైతు భరోసారైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతుకు ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున, యాసంగి 2025 26 సంవత్సరమునకు గాను మొత్తం 2 లక్షల 67 వేల 980 మంది రైతుల ఖాతాల్లో 166 కోట్ల 47 లక్షల రూపాయలు అందించడం జరిగింది.

**రైతు రుణమాఫీ**

దేశంలో ఎన్నడు జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణమాఫిచేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.

**రైతు భీమా**

రైతు అకాల మరణం సంభవించిన సందర్భంలో రైతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రూ.5,00,000/- ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. మెదక్ జిల్లాలో రైతు భీమా పథకము కింద 2025-26 వ సవంత్సరానికి మరణించిన 577 మంది రైతు కుటుంబాలకు 28 కోట్ల 85 లక్షల రూపాయల జను చేయడం జరిగినది

**రాజీవ్ ఆరోగ్యశ్రీ**

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలుచేయడంతో పాటు, ఈ పథకం ద్వారా పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 36 వేల 232 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 101 కోట్ల 30 లక్షల రూపాయలు ఖర్చు చేసింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -భాగంగా జిల్లాలో మాతృ, శిశు, యౌవన, వృద్ధుల ఆరోగ్య సేవలు, చీజణ (అసంక్రమిత వ్యాధులు) - హైపర్టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ మొదలైనవి, సంక్రమణ వ్యాధులు, ఎయిడ్స్ పై అవగాహన, నివారణ కార్యక్రమం కార్యకరమ్లు చేయడం జరిగింది.500 రూపాయలకే వంట గ్యాస్:

ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 961 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికిగాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.

**ఇందిరమ్మ ఇండ్ల పథకం :**

బడుగు బలహీన వర్గాల ప్రజల సొంత ఇంటి కళను సాకారం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో మొదటి విడతలో రూ.454.90 కోట్ల బడ్జెట్తో మొత్తం 9,098 ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. మంజూరైన ఇండ్లలో ఇప్పటికే 7,146 ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమై. అందులో 3681 గృహాలు ఇప్పటికే స్లాబ్ స్థాయికి మరియు పూర్తి స్థాయి నిర్మాణానికి చేరుకోగా, మిగిలిన ఇండ్లన్నీ వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటివరకు 5,816 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో రూ. 146.32కోట్లను నేరుగా జమ చేయడం జరిగింది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -భాగంగా జిల్లాకు మొత్తం 2,182 ఇండ్ల గృహ ప్రవేశాల లక్ష్యాన్ని కేటాయించడమైనది. ఏప్రిల్ 20 నుండి 26 వరకు నిర్వహించిన మొదటి సంక్షేమ వారంలోనే 1,040 గృహ ప్రవేశాలను విజయవంతంగా పూర్తి చేశాము.

**టిజి -- ఐపాస్ :**

ఐపాస్ విదానంలో ఇప్పటివరకు 1398 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిజి పరిశ్రమలు 12,916.18 కోట్ల పెట్టుబడితో 27,325 మందికి ఉపాది కల్పించడానికి ఏర్పాటు అవుతున్నాయి. టి. జి ఐపాస్ పద్దతి ద్వారా 1,398 యూనిట్లకు సంబందించి 3,377 అనుమతులకు ధరఖాస్తు చేసుకోగా ఇందులో 2,805 అనుమతులు వివిధ విభాగముల నుండి ఇవ్వడం.

**పౌర సరఫరా శాఖ:**

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 40 వేల 833 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా ఏప్రిల్, మే, జూన్ మాసములకు 14 వేల 975 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. జిల్లాలో 27,062 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగింది మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 1 లక్ష 3 వేల 333 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం 0?.యాసంగి 2025 26 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు కల్పించుటకై, వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 3 లక్షల 5 వేల 018 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 64 వేల 493 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 512 కోట్ల 15 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

**ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ**

2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ పంట 522 మంది రైతులు 1,858 ఎకరాలలో సాగు చేపట్టగా 2 కోట్ల 80 లక్షల రూపాయల సబ్సిడీ అందించడం జరిగినది. మైక్రో ఇరిగేషన్ పథకం ద్వారా 563 మంది రైతులకు 538 ఎకరాల విస్తీర్ణములో బిందు మరియు తుంపర సేద్య పరికరాలకు 2 కోట్ల 10 లక్షల సబ్సిడీ అందించడం జరిగింది.

**విద్య**

మెదక్ జిల్లాలో 10 వ తరగతి ఫలితాలలో 96.63% ఉత్తీర్ణత సాదించడం జరిగింది. ప్రీ ప్రైమరీ నుండి పదవ తరగతి వరకు ఈ విద్యా సంవత్సరంలో మధ్యాహ్న భోజనంతో పాటు మంచి పౌష్టిక విలువలతో కూడినటువంటి వివిధ రకాల అల్పాహారం (బ్రేక్ ఫాస్ట్) పాలు మరియు రాగి జావా అందించబడుతుంది.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మే 11 నుండి 17 వరకు మెదక్ జిల్లా కేంద్రంలోని భవిత సెంటర్లో ఎంపిక చేయబడిన 125 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ మరియు సమగ్ర శిక్ష తెలంగాణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంఏర్పాటు చేసి, రు. 9,51,233=00 (తొమ్మిది లక్షల యాభై ఒక్క వేయి రెండు వందల ముప్పై మూడు రూపాయల) విలువైన ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది

**జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ**

చేయూ పథకము ద్వారా వృద్దాప్య పించన్లు 35600, వితంతు 43,338 వికలాంగుల 7,962 గీత కార్మికుల 834 చేనేత కార్మికులు 444 బీడి కార్మికులు 15,652 ఒంటరి మహిళలు 4,096 455 మరియు డయాలిసిస్ 160 మొత్తము పించన్లు 10,8642 మందికి గాను ప్రతి మాసము రూ.24.71 కోట్లు అందించడం జరుగుతుంది.2026-27 ఆర్థిక సం.లో బ్యాంక్ లింకేజీ 12,000 సంఘాలకు 610.72 కోట్లు లక్ష్యానికి గాను ఇప్పట్టి వరకు 404 సంఘాలకు 33.54 కోట్లు రూపాయల ఋణాలు అందించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి సోలార్ (2వీఔ) సంబందించి 8 ఎకరాల దేవాదాయ శాఖ భూమి నర్సాపూర్ మునిసిపాలిటీ నందు గుర్తించడము జరిగినది. 40 లక్షల రూపాయలు సెర్ప్ నుండి మండల సమాఖ్యకు ఖాతా నందు జమచేయడము జరిగినది. ఇట్టి పనులు ప్రాంభము కావడము జరిగినది.

**మెప్మా**

2025-26 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 514 సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 68 కోట్ల 46 లక్షల రూపాయల రుణాన్ని మంజూరి చేయడం జరిగింది మరియు 854 మహిళా సంఘాలకు 3 కోట్ల 9 లక్షల రూపాయల వడ్డీలేని రుణాలు మంజూరి చేయడం జరిగింది.ఇందిరా మహిళా శక్తిలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 161 వ్యక్తిగత మరియు గ్రూప్ యూనిట్లకు 5 కోట్ల 72 లక్షల రూపాయల ఋణాలు మంజూరు చేయడం జరిగింది.అటవీ శాఖజిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను వన మహోత్సవం కార్యక్రమం ద్వారా 37 లక్షల లక్ష్యానికి గాను 38 లక్షల మొక్కలు మెదక్ జిల్లాలో నాటడం జరిగింది మరియు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ కార్యాలయములలో పరిసరాలు, పాత దస్త్రాలను శుభ్ర పరచడం జరిగినది.విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయితీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరిగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ వారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన (ూతీతీఱజవ ూశ్రీఱజవ) కార్యక్రమంలో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలు నిరోధించడం, రహదారుల ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103